ong-5_ong-5.qxd 10/23/2026 11:50 PM Page 1



## వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో అద్దంకి వైసిపి ఇన్‌చార్జి అశోక్ కుమార్ భేటీ

- అద్దంకి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చ



**అద్దంకి, అక్టోబరు 23, ప్రభాతవార్త**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా అద్దంకి నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను డాక్టర్ అశోక్ కుమార్ అధినేత జగన్మోహన్‌రెడ్డికి వివరించారు. దీనితో పాటు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు, అనుసరించాల్సిన క్షేత్రస్థాయి వ్యూహాలపై జననేత జగనన్నతో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో విజయావకాశాలను మెరుగుపరుచు కోవడం, గ్రామస్థాయి నుంచి పార్టీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై జగనన్న పలు కీలక సూచనలు, దిశానిర్దేశం చేశారు. అనంతరం డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. పార్టీయే ఊపిరిగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు, నాయకుడి కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా అద్దంకి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ జెండాను మరింత ఎత్తున ఎగరవేసేందుకు శ్రేణులన్నింటినీ సమాయత్తం చేస్తామని ఈ సందర్భంగా చింతలపూడి పేర్కొన్నారు.

## చీమకుర్తి ఎంపీటీసీలకు 108 నామినేషన్




**చీమకుర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
చీమకుర్తి మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల కార్యక్రమం శుక్రవారం పూర్తయింది. ఎన్నికల అధికారి వరలక్ష్మి పర్యవేక్షణలో చీమకుర్తి ఎండిఓ కార్యాలయంలో నామినేషన్లు ముగిశాయి మొత్తం 14 ఎంపీటీసీలకు గాను 108 నామినేషన్లు దాఖలయ్యాయి. పార్టీల వారీగా దాఖలైన నామినేషన్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ నుంచి 55, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 40, కాంగ్రెస్ పార్టీ నుంచి 03, జనసేన పార్టీ నుంచి 01, సీపీఐ 02, స్వతంత్ర అభ్యర్థులు 06, బహుజన్ సమాజ్ పార్టీ-01 మొత్తం నామినేషన్లు - 108 దాఖలు చేశారు.

## కొండపిలో చివరి రోజు 18 నామినేషన్ దాఖలు

**కొండేపి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
ఎంపీటీసీ నామినేషన్ స్వీకరణ స్వీకరణకు చివరి రోజు అయిన శుక్రవారం 18 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రత్న మంజుల తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల నుండి 10 నామినేషన్లు వైఎస్ ఆర్ సి పి అభ్యర్థుల నుండి మూడు నామినేషన్లు ఇండిపెండెంట్ అభ్యర్థులు మూడు సిపిఎం పార్టీ అభ్యర్థుల నుండి2 నామినేషన్లు దాఖలైనట్లు ఆమె తెలిపారు. మూడు రోజులు పాటు జరిగిన నామినేషన్ స్వీకరణ లో మొత్తం 61 నామినేషన్లు దాఖలైనట్లు ఆమె తెలిపారు. అందులో టిడిపి 30 నామినేషన్లు వైసీపీ 24 ఇండిపెండెంట్లు 4 సిపిఎం 3 నామినేషన్లు దాఖలైనట్లు ఆమె తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ నామినేషన్లు

- భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వేటపాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**
వేటపాలెం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంపీటీసీల నామినేషన్ల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా టు లేయర్ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ వేసే ప్రక్రియలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు పోలీసులకు గాని, హెల్ప్ లైన్ నెంబర్ కు గానీ తెలిపి పోలీసు భద్రతల మధ్య నామినేషన్ వేయవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలకు శుక్రవారం చివరి రోజు కావడంతో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన అన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

- 15 ఎంపీటీసీలకు 91 నామ పత్రాల సమర్పణ



**బల్లికురవ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
మండల ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికల నేపథ్యంలో, 21న ప్రారంభమైన నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది . మండలంలోని 15 మండల ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించి 91 నామ పత్రాలు సమర్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వరలక్ష్మి తెలిపారు. వీరిలో తే దేపా 42, వైకాపా 38 ,బి జె .పి 1,జనసేన 2చోట్ల నామ పత్రాలు సమర్పించగా, స్వతంత్రులు ఏడుగురు బరిలో నిలవనున్నట్లు వివరాలు వెల్లడించారు .ఎంపీడీవో కుసుమకుమారి, తాసిల్దార్ రవి నాయక్, కార్యాలయ సిబ్బంది నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన నేతలకు తమ వంతు సహకారం అందజేశారు. నామినేషన్ల పర్వం ఆరంభమైనప్పటినుండి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షించారు. స్వల్ప ఉద్రిక్తతలకు కూడా తావు లేకుండా నామినేషన్ల పర్వం ముగియటంలో పోలీసు శాఖ తమవంతు పాత్ర ప్రశంసా యుతంగా పోషించింది.

## మానవత్వం చాటిన శివం ఫౌండేషన్

- మంచుకొండ అనసూయ అంత్యక్రియలకు శివం పౌండేషన్ ఆర్థిక సాయం



**ఒంగోలు, ప్రభాతవార్త**
శివం ఫౌండేషన్ ఛైర్మన్ గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఈరోజు నిరుపేద మంచు కొండ అనసూయ అంత్యక్రియలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళ్ళితే ఒంగోలు గాంధీనగర్ రెండో లైన్లో నివసిస్తున్న మంచుకొండ శ్రీనివాసులు భార్య అనసూయ అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించాడు అంత్యక్రియలకు ఇబ్బంది పడుతూ శివం పౌండేషన్ ఛైర్మన్ శ్రీహరిని సంప్రదించగా మానవత్వంతో ఈరోజు అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ శ్రీనివాసులు బొమ్మలు బండి మీద పెట్టుకొని వీధి వీధి తిరిగి అమ్ముకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. పూట గడవని స్థితిలో భార్య మరణించింది అంత్యక్రియలకు ఇబ్బంది పడుతున్నారు. వారి బాధను అర్థం చేసుకుని మానవత్వంతో శివం ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీహరి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటారని తెలిపారు. శివం ఫౌండేషన్ ఛైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ నీస్సయిలైన వృద్ధులు మరణిస్తే అంతిక్రియలకు ఆర్థిక సాయం అందిస్తానని ప్రతిరోజు శివం ఫౌండేషన్ ద్వారా అనాథలకు అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నామినేషన్ పక్రియ పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



**ఒంగోలు, ప్రభాతవార్త**
శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.రాజబాబు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి జడ్పిటిసి, ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియను కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియను ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జే.పంగులూరు, లింగసముద్రం రిటర్నింగ్ అధికారులతో ఇతరులతో మాట్లాడి నామినేషన్ల ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియకు అభ్యర్థులను అనుమతించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ కేంద్రం నుండి వంద మీటర్ల పరిధిలో నిబంధనను తూచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు అలసత్వం వహించవద్దని ఆయన సూచించారు.

### జిల్లాలో ప్రశాంత వాతావరణంలో

# ముగిసిన జెడ్పిటీసి,ఎంపిటీసి నామినేషన్ల ప్రక్రియ

- అభ్యర్థులందరికీ సమాన రక్షణ - స్వేచ్ఛగా నామినేషన్లు వేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు
- ఫిర్యాదులపై తక్షణమే స్పంద నశాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు




**ఒంగోలు, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగా జెడ్పిటీసి, ఎంపిటీసి స్థానాలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ అత్యంత ప్రశాంతమైన, పారదర్శకమైన వాతావరణంలో పూర్తయిందని కలెక్టర్ పి.రాజాబాబు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**ఒంగోలులో చివరి రోజు నామినేషన్ల జోరు..**
ఒంగోలులో జడ్పీటీసీ, ఎంపీటీసీ చివరి నామినేషన్ల జోరు కొనసాగింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆఖరు రోజైన శుక్రవారం నామినేషన్‌లు దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు. మొత్తం 27జడ్పీటీసీలకు గాను 225మంది నామినేషన్లు వేశారు. ఆమ్ ఆద్మీపార్టీ 3, బీఎస్పీ 3, బీజేపీ 3, సీపీఐ, సీపీఎం3, కాంగ్రెస్ 5, జనసేన 11, టీడీపీ 101, వైసీపీ 79మంది, ఇండిపెండెంట్‌లు 16 మొత్తం 225 మంది జడ్పీటీసీకి జిల్లాలో నామినేషన్‌లు దాఖలు చేశారు. అలాగే ఎంపీటీసీ స్థానాలకు 1977మంది నామినేషన్లు దాఖలు చేశారు. 943మంది టీడీపీ తరుపున, 794 వైసీపీ తరుపున ఇండిపెండెంట్ 240మంది ఎంపీటీసీకి నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారు.

**అభ్యర్థులకు పూర్తి రక్షణ - నిష్పాక్షికమైన చర్యలు..**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఎక్కడా ఏ విధమైన వ్యత్యాసాలు చూపించకుండా పూర్తిగా నిష్పాక్షికంగా వ్యవహరించిందని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన ప్రతి అభ్యర్థికీ తగిన రక్షణ కల్పిస్తూ, ఎవరికీ ఎలాంటి ఆటంకాలు ఎదురవకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నామినేషన్లు వేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నా యంటూ గురువారం కొంతమంది అభ్యర్థులతో పాటు మాజీ మంత్రులు కూడా ఫిర్యాదులు చేశారని, అలాగే కాల్ సెంటర్ ద్వారా కూడా కొన్ని వినతులు అందాయని ఆయన ప్రస్తావించారు. ఆ ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించిందని, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి సంబంధిత అభ్యర్థులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించారని వివరించారు. దీనితో వారందరూ ప్రశాంతంగా నామినేషన్లు వేసుకోగలిగారని, ఆ తర్వాత జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలుపుతూ సందేశాలు కూడా పంపారని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ పూర్తయినందున, మున్సిపాలిటీకి సంబంధించి పోటీలో ఉండే తుది అభ్యర్థుల ఫైనల్ లిస్టును రాబోయే 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇక జెడ్పిటీసి, ఎంపిటీసి నామినేషన్ల ఘట్టం పూర్తికావడంతో, తదుపరిగా నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల ప్రక్రియలు ముగిసిన వెంటనే పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను పబ్లిష్ చేస్తామని చెప్పారు. ఈ నామినేషన్ల ప్రక్రియ అంతా ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**సమస్యాత్మక ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన..**
జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పక్కాగా అమలు చేస్తూ జిల్లా వ్యాప్తంగా బలమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గతంలో కొంత ట్రబుల్ లేదా ఉద్రిక్తతలు చోటుచేసుకున్న కొండేపి, కందుకూరు, దర్శి, అద్దంకి, ముండ్లమూరు తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచే స్వయంగా పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించినట్లు ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందకుండా నిర్భయంగా నామినేషన్లు వేసేలా పోలీసు శాఖ పూర్తి భరోసా నిచ్చిందని స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియలాగే రాబోయే ఎన్నికల తదుపరి ఘట్టాలైన స్క్రూటినీ, ఉపసంహరణలు మరియు పోలింగ్‌ను కూడా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగమంతా సమన్వయంతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేస్తామని ఎస్పీ చెప్పారు.

## ఎంపీటీసీ నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు
- చివరి రోజు నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ముండ్లమూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియలో భాగంగా చివరిరోజు ముండ్లమూరు నామినేషన్ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్పీక్షేత్రస్థాయిలో పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు నిర్భయంగా తమ నామినేషన్లు సమర్పించుకోవచ్చని జిల్లా ఎస్పీ పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా తెలియజేశారు. ఎవరైనా నామినేషన్ల దాఖలుకు ఆటంకం కలిగించినా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అటువంటి పరిస్థితుల్లో అభ్యర్థులకు పోలీసు వాహనంలోనే నామినేషన్ కేంద్రానికి తీసుకెళ్లి, నామినేషన్ దాఖలు చేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 30 పోలీస్ యాక్ట్,163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ (144 సీఆర్పీసీ సెక్షన్) అమలులో ఉన్నందున నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులుగా గుమిగూడరాదని, నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో అనుమతి లేని వ్యక్తులు ఉండరాదని పోలీసులు పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా ప్రజలకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా ఉన్నవారిని అక్కడి నుంచి పంపించి వేశారు. నామినేషన్ కేంద్రాల



పరిసరాల్లోనూ ఎన్నికల నియమావళి, పోలీసు ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీసులు స్పష్టం చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా డ్రోన్ కెమెరాల ద్వారా పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, సీసీ కెమెరాలు ద్వారా పరిస్థితులను నిరంతరం గమనిస్తున్నారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిసిఎస్ సిఐ కమలాకర్,తాళ్లూరు ఎస్సై మల్లికార్జునరావు,ముండ్లమూరు ఎస్సై కోటేశ్వరరావు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల విధుల్లో మైక్రో అబ్జర్వర్లదే కీలక పాత్ర

- మైక్రో అబ్జర్వర్ల శిక్షణలో జిల్లా ఎన్నికల పరిశీలకులు హెప్సిబారాణి



**ఒంగోలు, ప్రభాతవార్త**
రాష్ట్ర ఎన్నికల సంఘానికి, జిల్లా ఎన్నికల పరిశీలకులకు క్షేత్రస్థాయిలో పనిచేసే మైక్రో అబ్జర్వర్లే కళ్ళు, చెవులు వంటి వారని జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.హెప్సిబారాణి అన్నారు. శుక్రవారం ప్రకాశం భవనంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెప్సిబారాణి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, బిఎల్‌వో హెల్ప్ డెస్క్, ఇతర సౌకర్యాలను సూక్ష్మస్థాయిలో పరిశీలించడంలో మైక్రో అబ్జర్వర్లదే కీలకపాత్ర అన్నారు. ఎన్నికల మ్యాన్యువల్ ప్రకారం ఈ దిశగా విధులపై అవగాహన పెంచుకోవాలన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మైక్రో అబ్జర్వర్లు కూడా పూర్తిస్థాయి అవగా హనతో విధులకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, చెక్ లిస్ట్ ద్వారా విధులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్యాలె ట్ బాక్స్‌లను నిర్వహించే విధానంపైనా ప్రత్యక్ష అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ సమావేశంలో అర్బన్ ఎలక్షన్స్ నోడల్ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, ఎల్.డీ.ఎం.రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజా మ్యాత్యూ పాల్గొన్నారు.

## కొత్తపట్నం మండలంలో 94 నామినేషన్లు

**కొత్తపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
కొత్తపట్నం మండలంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం 94 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ టీ. నారాయణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. వీటిలో వైఎస్సార్‌సీపీ నుంచి 47, టీడీపీ నుంచి 42, జనసేన నుంచి 2, సీపీఐ నుంచి 3 నామినేషన్లు దాఖలైనట్లు వెల్లడించారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో తదుపరి ఎన్నికల కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారించారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు.

# తొడలు కొట్టిన నేతలు.. ఇప్పుడు వెనక్కి తగ్గారా..?

- కారాలు, మిరియాలు నూరిన

వాళ్లు సడన్‌గా కాళ్లబేరానికి ఎందుకొచ్చారు

**ఒంగోలు, ప్రభాతవార్త**
అడిగినవన్ని సీట్లు ఇవ్వకుంటే మాది సోలో ఫైట్ అంటూ బేరాలు పలికిన వాళ్లు ఇప్పుడు ఎందుకు కొన్ని సీట్లు అయిన ఇవ్వండి అని అంటున్నారు, ఒకసారి కమీట్ అయితే మా మాట మేమే వినబోమంటూ మీసాలు మెలేసిన వాళ్లు తెల్లాసే సరికి మీ దయ మాప్రాప్తం అన్నట్లు ఎందుకు సరెండర్ అయ్యారు. ప్రకాశం జిల్లా సీట్ల పంపకాల వెనుక ఏం జరిగింది, జనసేన వైఖరి ఎందుకు మారింది.. తగ్గేదేలే అన్నారు.. మా సత్తా చూపిస్తామన్నారు.. మేము డిసైడ్ అయ్యాం, టాప్ గేర్ వేసేశాం, ఇక మాటల్లేవ్, మాట్లాడుకోవడం ల్లేవ్, మేమడిగినట్లు మున్సిపల్ కార్పొరేషన్‌లో 30శాతం సీట్లు ఇవ్వాల్సిందేనని టీడీపీకి డిమాండ్ పెట్టారు ప్రకాశం జిల్లా జనసేన నాయకులు. కాదు కూడదంటే చెప్పండి, పొత్త ధర్మం పాటిస్తూనే సింగిల్‌గా పోటీకి కూడా సై అంటూ ప్రకటించేశారు. ఇదంతా గమనిస్తున్న పొలిటికల్ పరిశీలకులు ప్రకాశం జిల్లా కూటమిలో ఏదో జరగబోతుంది. మిన్నువిరిగి మీద పడుతుందేమోనంతగా ఫీలయ్యారు. కట్ చేస్తే.. ఇప్పుడు ముందు 18సీట్లకు తగ్గే ప్రసక్తే లేదన్న గ్లాస్ లీడర్స్ 18 చోట్ల బీఫారాలు ఇచ్చి పోటీకి నిలబెట్టారు. ఇంత వరకు భాగానే ఉంది. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో 3,4 మినహా పదెనిమిదింటిలో తెలుగుదేశం వారు కూడా పోటీ చేస్తున్నారు. వాస్తవానికి ఒంగోలు సిటీయే కాదు. మొత్తం జిల్లాలోనే జనసేనకు అంత బలం లేదన్నది లోకల్ టాక్. అసలు జిల్లా పార్టీలో అంతమంది ఆ స్థాయి నాయకులు కూడా లేదని అంటారు. పొత్తు లేకుండా సొంతంగా పోటీ చేస్తే గెలుస్తామన్న గ్యారంటీ లేదని ఒంగోలు జిల్లా గ్లాస్ నేతలే ఆఫ్‌ద



రికార్డులో ఒప్పుకుంటున్నారంటా. కానీవీటన్నింటిని పట్టించుకోకుండా గ్రౌండ్ రియాల్టీతో సంబంధం లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మాకు 30శాతం సీట్లు ఇవ్వాల్సిందే. మేము సొంతంగా పోటీ చేస్తామని ప్రకటించేశారు. జనసేన పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్ ఒంగోలులో 18డివిజన్లలో పోటీ చేసేందుకు 18బిఫారామ్‌లు అందజేశారు. వాటిలో ఎక్కువ భాగంగా టీడీపీ అభ్యర్థులు కూడా పోటీచేయడం గమనార్హం. ఇక పొత్తు ధర్మం ఎక్కడుందని కొందరు జనసేన నేతలు ప్రశ్నిస్తున్నారు. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో 62డివిజన్లు ఉన్నాయి. ఇందులో 30శాతం అంటే 18సీట్లు కావాలంటూ జనసేన మొదట్లో డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా ఉందని, ఇక్కడ కూడా అదే కావాలంటూ ఒత్తిడి తీసుకువచ్చారంటా లోకల్ గ్లాస్ లీడర్స్ ఒక 10సీట్లు ఇద్దామనుకున్న టీడీపీకి ఈ డిమాండ్ కాస్త ఓవర్ అనిపించిందంటా. క్షేత్రస్థాయిలో వారి బలమేమిటో తెలుసుకోకుండా జనసేన నేతలు ఎక్కువ ఆశిస్తున్నారంటూ టీడీపీలో అంతర్గత చర్చలు కూడా జరిగాయంటున్నారు. ఆ పార్టీని ఎక్కడా తక్కువ చేయకుండా జనసేన బలంగా ఉన్న ఒక 7,8 డివిజన్స్‌ను వారికి కేటాయించి 100శాతం స్ట్రైక్ రేట్ ఉండేలా చూద్దామని పూర్తి సహకారం అందించి ఆ సీట్లలో వారిని గట్టెక్కిద్దామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు భావించారంటా. కానీ స్థానిక జనసేన నేతల ఆలోచనలతో మ్యాచ్ అయ్యే పరిస్థితి కనిపించకపోవడం గమనార్హం. నేల విడిచి సాము చేసే బదులు.. వాస్తవాలకు దగ్గరగా ఆలోచిస్తే కూటమి బలపడడంతో పాటు మనం కూడా పిడికిలి బిగించి ఉంటామని అలా కాదని దానిని ఓపెన్ చేస్తే ఏవి ఉండబోదని జన నేతలు మాట్లాడుకోవడం ఇప్పుడు ఒంగోలు పొలిటికల్ సర్కిల్‌లో హాట్‌టాఫిక్ అయింది.

## కారంచేడు - 3 టీడీపీ అభ్యర్థిగా పేర్లి సుభాషిని నామినేషన్



**కారంచేడు, అక్టోబర్23, ప్రభాతవార్త**

కారంచేడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఇందులో భాగంగా కారంచేడు3 ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా పేర్లి సుభాషిని నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో కారంచేడు మండలంలో ఎన్నికల సందడి నెలకొంది.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు.

## పర్చూరు జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా షేక్ మీరాబి



**పర్చూరు, అక్టోబర్23, ప్రభాతవార్త**

పర్చూరు మండల జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా షేక్ మీరాబి శుక్రవారం బాపట్లలో నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆమె కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్ణీత నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను సమర్పించారు.పర్చూరు మండలంలో జెడ్పీటీసీ స్థానానికి కూటమి తరపునఆమె పోటీ చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అభ్యర్థులు తమ నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు.షేక్ మీరాభి నామినేషన్ దాఖలు చేయడంతో పర్చూరు మండలంలో ఎన్నికల సందడి నెలకొంది.రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

### - అబ్జర్వర్ పద్మావతి



**పర్చూరు, అక్టోబర్23, ప్రభాతవార్త**

పర్చూరు మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఏవీఎల్ పద్మావతి శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సంబంధిత అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా పోతుకట్ల, వీరన్నపాలెం గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అబ్జర్వర్ పద్మావతి సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆమె తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నుంచి ఎన్నికల నిర్వహణ వరకు పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## అంబులెన్స్‌లోనే ఇద్దరు కవల పిల్లలకు జననం



**కారంచేడు, అక్టోబర్23, ప్రభాతవార్త**

చీరాల గాంధీనగర్‌కు చెందిన పాముల నాగమణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కారంచేడు 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.నాగమణికి పురిటి నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈఎంటీ పి. కిషోర్ బాబు, పైలట్ కె.అరుణ్ అప్రమత్తమై ఆమెకు అవసరమైన వైద్య సేవలు అందించారు.108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం చేయించారు. నాగమణి ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చారు. తల్లితో పాటు ఇద్దరు శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.అత్యవసర సమయంలో వెంటనే స్పందించి, అంబులెన్స్‌లోనే ప్రసవం చేయించి తల్లీబిడ్డలకు వైద్య సహాయం అందించిన 108 సిబ్బందిని స్థానికులు అభినందించారు. సమయానికి స్పందించి సేవలందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ విజయ సునీత



**హనుమంతునిపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయ సునీత శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ విధానం, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసులు,ఏఆర్వోలు,ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, తహసీల్దార్ షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

### - ఎంపీటీసీ స్థానాలకు 123 నామినేషన్లు.. జడ్పీటీసీకి రెండు

### - టీడీపీ 53, వైకాపా 56, జనసేన 10, కాంగ్రెస్ 3, స్వతంత్రం 1

**సింగరాయకొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త**

సింగరాయకొండ మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ప్రశాంతంగా ముగిసాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఎంపీటీసీ నామినేషన్లు స్వీకరించారు. మండలంలోని 19 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 123 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో సీహెచ్ సుచరిత తెలిపారు. వీటిలో టీడీపీ నుంచి 53, వైకాపా నుంచి 56, జనసేన నుంచి 10, కాంగ్రెస్ నుంచి మూడు, స్వతంత్ర అభ్యర్థిగా ఒకరు నామినేషన్ వేశారు. మండలంలోని ఒక్క జడ్పీటీసీ స్థానానికి ఒంగోలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో టీడీపీ, వైకాపా అభ్యర్థులు ఒక్కొక్కరు చొప్పున రెండు నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం నామినేషన్ పత్రాలను పరిశీలించనున్నట్లు ఏఆర్వో వెంకట్రావు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ శ్రీహరి, ఎస్సై ఎల్.సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# కందుకూరులో జిల్లా ఎస్పీ పర్యటన



**కందుకూరు అక్టోబరు 23, ప్రభాతవార్త**

స్థానిక ఎన్నికల నామినేషన్‌ల దృష్ట్యా జిల్లాఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు శుకృవారం కందుకూరు,పొన్నలూరు మండలాల్లో జరుగుతున్న నామినేషన్‌ల తీరుతెన్నులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్‌ల సందర్భంగా ఎటువంటి అసాంఘికచర్యలను ఉపేక్షించవద్దని పోలీసులకు ఆయన సూచించారు.సంఘవిద్రోహక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉండాలన్నారు.పొన్నలూరు, కందుకూరు తదితర మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులు, వారి ప్రతినిధుల వాహనాలు రాకపోకలను సమీక్షించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అమల్లో ఉన్న పోలీసు 30 యాక్ట్,144 సిఆర్.పి.సి నిషేధాజ్ఞలు,ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం, ఎస్బిసిఐ శ్రీనివాసరావు, కొండేపి సీఐ రమణయ్య, ఆర్ఐ రమణారెడ్డి, పొన్నలూరు ఎస్సై శివ నాగరాజు, కందుకూరు ఎస్సై భార్గవ్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

## చెదురుమదురు సంఘటనల మధ్య ఎన్నికల నామినేషన్

### - పోలీసుల సహకారంతో ప్రశాంతంగా ముగిసిన ఘట్టం

### - నిలిచిపోయిన 7ఎంపీటీసీల నామినేషన్‌లు

### - ఇన్‌చార్జీ బుర్రాను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

### - ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేసిన వైసీపీ



**కందుకూరు అక్టోబరు 23 ప్రభాతవార్త**

కందుకూరులో స్దానిక సంస్దల నామినేషన్‌ల ఘట్టం చెదురుమదురు సంఘటనల మధ్య గురువారం ప్రశాంతంగా ముగిసింది.పరిసర నియోజకవర్గాల్లో ఘర్షణలు బారీగా జరిగినా పోలీసుల అప్రమత్తవడం, వైసీపీ ఇన్‌చార్జీ బుర్రాను హౌస్ అరెస్టుచేయడం,జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు కందుకూరు లో పర్యటించడం,ఏఆర్ పోలీస్ అధికారులును విధులకు కేటాయించడం తదితర అంశాలతో నామినేషన్ ఘట్టంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనల చోటుచేసు కోలేదు.దీంతో నామినేషన్‌ల ఘట్టం ప్రశాంతంగా ముగిసినట్లైంది. నియోజకవర్గంలోని 59ఎంపీటీసీలలో 52ఎంపీటీసీలకు ప్రశాంతంగా నామినేషన్‌ల వేశారు.7స్దానాలలో వైసీపీ నేతలు నామినేషన్‌లు వేయలేదు.అధికారపార్టీ నాయకులు, పోలీసుల అరాచకాలతో వేయలేకపోయామని వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఎన్నికలసంఘం ఆదేశాలతో మండల ప్రాదేశిక స్దానాల ఎన్నికలకు అర్హతగల అభ్యర్దుల దరఖాస్తులు ఆహ్వానించారు.ఈ నెల 21నుంచి 23వరకు దరఖాస్తు చేయాలని సూచించారు.ఈ నేపద్యంలో వివిద రాజకీయపక్షాలనుంచి ఆయా మండల కార్యాలయాల్లో ధరఖాస్తులు దాఖలు చేశారు.నామినేషన్ దాఖలు సమయంలో చెదురుమదురు సంఘటనలు చోటుచేసుకున్నాయి.గుడ్లూరు,లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాలలో అధికారపార్టీ నేతలు తమ ధరఖాస్తులను అడ్డుకున్నారని వైసీపీ అభ్యర్దులు పలుఆరోపణలు చేశారు.ఈ సందర్భంగా సీఐ జగదీష్ మాట్లాడుతూ శాంతిభద్రతలలో బాగంగా వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను హౌస్ అరెస్టు చేసినట్లు తెలిపారు.

### గుడ్లూరులో ఘర్షణ :

గుడ్లూరులో నామినేషన్ సందర్భంగా టీడీపీ నాయకులు,పోలీసులు వైసీపీ అభ్యర్దులను అడ్డుకున్నారని ఆరోపించారు.దీంతో కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ బుర్రామధుసూదన్ యాదవ్ గుడ్లూరు కేంద్రంలోకి వెళ్లారు.పోలీసులతో వాగ్వాదానికి దిగారు.అధికారపార్టీనేతల కనుసన్నల్లో తమ అభ్యర్దులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.ఈ మేరకు ఉన్నతాధికారులుకు పిర్యాదుచేశారు.సజావుగా తమ అభ్యర్దుల నామినేషన్‌లను స్వీకరించకపోతే ఆమరణదీక్ష చేస్తామని మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి హెచ్చరించారు.అనంతరం పోలీస్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.గుడ్లూరుకు ఏఆర్ డీస్పీకి విధులు అప్పగించారు.దీంతో నామినేషన్ పర్వం సజావుగా సాగింది.12ఎంపీటీసీలకుగానూ 81మంది నామినేషన్‌లు వేశారు. ఇందులో టీడీపీ 35,వైసీపీ 39,సీపీఎం1,జనసేన2,బీఎస్‌పీ1,ఇండిపెండెంట్లు 3 చొప్పున దాఖలు చేశారు.

### వలేటివారిపాలెంలో...

వలేటివారిపాలెంలో తొలిరోజు వైసీపీ అభ్యర్దులను నామినేషన్‌లు వేయనీయలేదని వైసీపీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మినరసింహం తెలిపారు. మరుసటి రోజు చుండి నామినేషన్ వేయు సందర్భంగా వైసీపీ అభ్యర్ది నామినేషన్ పత్రాలును అధికారపార్టీ నాయకులు చించివేశారన్న ఆరోపణలువచ్చాయి. వైసీపీ,టీడీపీల మధ్య ఘర్షణవాతావరణం నెలకొంది.దీంతో గుడ్లూరు సీఐ సురేష్ అప్రమత్తమైనారు.ఎ ోలీసులు లాఠీచార్జీతో ఘర్షణను అదుపుచేశారు.అనంతరం డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు ఏర్పాటుచేశారు.అనంతరం ఆర్వో,ఎంపీడీవోల సమన్వయంతో నామినేషన్‌ల ప్రక్రియ సజావుగా సాగింది.10ఎంపీటీసీలకు 45మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో టీడీపీ నుంచి 18 వైసీపీ నుంచి 21,జనసేన నుంచి 1, ఇండిపెండెంట్లు 5గురు చొప్పున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సుజయ్‌కుమార్,ఎంపీడీవో వై శంకరరావులకు సమర్పించారు.

### లింగసముద్రంలో..

లింగసముద్రంలో 11ఎంపీటీసీలకుగానూ 44 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో కె.శ్రీనివాసులు తెలిపారు.ఇందులో టిడిపి-22, వైసీపీ-14,జనసేన-3,ఇతరులు-5 ఉన్నారు.అయితే ముత్యాలపాడు, చినపవని,వీఆర్‌కోట,అన్నెబోయినపల్లె ఎంపీటీసీలకు వైసీపీ అభ్యర్దులు నామినేషన్‌లు వేయలేదు.టీడీపీ,వైసీపీ నేతల మధ్య ఘర్షణతో నామినేషన్‌లు ప్రక్రియ సజావుగా సాగలేదు వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా లింగసముద్రం వెళ్లికార్యకర్తలకు భరోసా ఇచ్చారు.టీడీపీనాయకుల,పోలీసుల గుండాయిజం వలన ఆయా స్దానాల్లో నామినేషన్‌లు వేయలేకపోయారని వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు.నామినేషన్‌లు వేయనీయకపోతే ఆమరణదీక్ష చేస్తానని మీడియా సమావేశంలో హెచ్చరించారు.శుకృవారం ఏఆర్ డీఎస్‌పీ కె.శ్రీనివాసరావు భరోసా కల్పించారు. నామినేషన్‌లుకు వేయమనివైసీపీ అభ్యర్దులకు సూచించారు.మాలకొండరాయునిపాలెం ఎంపీటీసీకి మాత్రం నామినేషన్ వేశారు.మిగిలిన 4ఎంపీటీసీలు నామినేషన్‌లు వేయలేదు.

### ఉలవపాడులో...

ఉలవపాడు మండలంలో ప్రశాంతంగా జరిగింది. 15ఎంపీటీసీ స్దానాలకు 73 మంది నామినేషన్‌లు వేశారు.ఇందులోటిడీపీ-36,వైసీపీ-33,సీపీఎం-2,బీసీవై-1,ఇతరులు1చొపునవేశారు. పెదపట్టపుపాలెం ఎంపీటీసీస్దానం సామాజిక ఆచారం మేరకు అధికారపార్టీకి కేటాయించడం ఆనవాయితీ.ఈ నేపద్యంలో అది అధికారటీడీపీ అభ్యర్దికి ఏకగ్రీవం కావడం గమనార్హం.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం

### - 32 నామినేషన్ల దాఖలు

**తాళ్లూరు, అక్టోబర్ 23,ప్రభాత వార్త**

నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. ఈ నెల 21 నుంచి 23 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో కౌంటర్ల ద్వారా నామినేషన్ల స్వీకరించారు. 14 ఎంపీటీసీ లు గాను 32నామినేషన్లు వచ్చాయి.టీడీపీ 24,వైఎస్సార్ సీపీ 6, జనసేన 1,బీజేపీ 1 దరఖాస్తులు అందాయి.మల్కాపురం 2(టీడీపీ),1(జనసేన) తాళ్లూరు 1లో 2(టీడీపీ )తాళ్లూరు 2లో2 (టీడీపీ ),శివరాంపురం 2(టీడీపీ ), 1(వైసీపీ ), నాగం బొట్ల పాలెం 1(టీడీపీ ), 1(వైసీపీ ),దోసకాయలపాడు2,(టీడీపీ )వెలుగువారిపాలెం 1 (టీడీపీ )1(వైసీపీ), తురకపాలెం1,(టీడీపీ ),1(వైసీపీ),లక్కవరం 2(టీడీపీ ),మన్నేపల్లి1 (టీడీపీ )బొద్దికూరపాడు2, (టీడీపీ ) మాధవరం1,(టీడీపీ )తూర్పు గంగవరం 1లో (1 టీడీపీ)(1వైసీపీ),(1బీజేపీ )తూర్పు గంగవరం2 లో (1టీడీపీ)(1వైసీపీ),నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి, దేవ సహాయం తెలిపారు. కాగా, ఎంపీటీసీ ఎన్నికల నామినే షన్ల ప్రక్రియ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### - పొన్నలూరు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ





**పొన్నలూరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త**

ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులకు సూచించారు. పొన్నలూరులో గురువారం నామినేషన్ లలో జరిగిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పొన్నలూరులో తీసుకున్న భద్రతా చర్యలను అదేవిధంగా మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఎస్పీ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో కేంద్రం వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ప్రధాన వీధిలో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ బందోబస్తు చర్యలను పర్యవేక్షించారు.నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలసుబ్రమణ్యం,సిఐ రమణయ్య,ఎస్ ఐ.శివనాగరాజు పాల్గొన్నారు.

## తాళ్లూరు ఎంపీపీ అభ్యర్థిగా రమణమ్మ



**తాళ్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

తాళ్లూరు మండల ఎంపీపీ అభ్యర్థిగా తురక పాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి భార్య బొమ్మిరెడ్డి రమణమ్మ శుక్రవారం నామినేషన్ వేశారు. శివరాంపురం ఎంపీటీసీ స్థానానికి ఎంపీపీ అభ్యర్థి రమణమ్మ నామినేషన్ దాఖలు చేశారు.దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ డాక్టర్ గొట్టి పాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆశీస్సులతో టీడీపీ మండల నాయకులు సహకారంతో ఆమె ఎంపీపీ అభ్యర్ధిగా నామినేషన్ వేశారు. ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని ఈ సందర్భంగా రమణమ్మకి పలువురు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎస్‌పురం జడ్పిటిసి టిడిపి అభ్యర్థిగా కోటపాటి జనార్దన్‌రావు నామినేషన్ దాఖలు

### - మార్కాపురం జిల్లా జడ్పీ చైర్మన్ రేసులో ముందంజ



**పామూరు, అక్టోబర్23, ప్రభాతవార్త**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా జడ్పీ చైర్మన్ కేసులో ముందంజలో ఉన్న పామూరు మండలం బొట్లగూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త జె ఫౌండేషన్ అధినేత కోటపాటి జనార్దన్‌రావు సీఎస్‌పురం జడ్పిటిసి టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు జిల్లా కేంద్రమైన మార్కాపురం కలెక్టరేట్లో శుక్రవారం నాడు తన అనుచరులు అభిమానులు టిడిపి శ్రేణులతో కలిసి రెండు చెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఒంగోలు టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు ముక్కుఉగ్ర నరసింహారెడ్డి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబుల ఆమోదంతో అందరి సహాయ సహకారాలు అండదండలతో నామినేషన్ వేసినట్టు తెలుస్తుంది. నామినేషన్ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, నాదెళ్ల తిరుపతిరావు, గుర్రం వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెచ్ఎం గల్లా చెన్నయ్య, పీసీపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం బాలసుబ్బయ్య, కోరంపాడు మాజీ సర్పంచ్ దౌలత్, ఆర్కేపల్లి మాజీ సర్పంచ్ చావా సుబ్బయ్య, మిరియం నారాయణ, మిరియం వెంకటేశ్వర్లు, శ్రీరాములు నెలకుర్తి మహేశ్వరరావు, యువ చిమిలి వెంకటకృష్ణ, నాయకులు కమ్మ లక్ష్మయ్యచౌదరి, కోటపాటి వెంకటేశ్వర్లు కోటపాటి రాజశేఖర్, గుంటుపల్లి శ్రీనివాస్, బొమ్మినేని శివ, గూడూరు వెంకటాద్రి, చిమిలి వెంకటకృష్ణ తదితరులు జనార్ధన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# నామినేషన్ కేంద్రం పరిశీలన

**తాళ్లూరు, అక్టోబర్ 23,ప్రభాత వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. తాళ్లూరులోని నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును పరిశీలించారు.ఎక్కువ మందిని కేంద్రంలోకి అనుమతించవద్దని, నిబంధనల మేరకే అనుమతించాలని ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావుకు సూచించారు. అయన వెంట సీఐలు, సిబ్బంది ఉన్నారు.



7:7.qxd 10/23/2026 10:54 PM Page 1



# నైపుణ్యం జాబ్ పోర్టల్‌పై విద్యార్థులకు అవగాహన




**మార్కాపురం, అక్టోబరు 23, ప్రభాతవార్త**
విద్యార్థులు తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యం (నైపుణ్యం) జాబ్ పోర్టల్ యాప్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారులు సూచించారు. మార్కాపురంలోని జార్జ్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం బి.ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు ఈ యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా ఉపాధి కార్యాలయ డైరెక్టర్, స్కిల్ ఆఫీసర్ కుమారి ఎస్ ఇందిరాదేవి, జేడీఎం జి కోటేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి హాజరయ్యారు. నైపుణ్యం జాబ్ పోర్టల్‌లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకునే విధానం, విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను అన్వేషించడం, అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలుసుకోవడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని పొందడం వంటి అంశాలను వివరించారు. యాప్‌ను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, కెరీర్ అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు ఉద్యోగ అవకాశాలపై అవగాహన, నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. డిజిటల్ వేదికల ద్వారా కెరీర్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుని, భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ అకడమిక్స్ డా. వై సునీత, సీవోఈ డా. కె. అశోక్‌బాబు, డా. ఆర్‌అనూష, బి.ఫార్మసీచివరిసంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతా

## - పుల్లలచెరువు జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా బోగోలు సుబ్బారెడ్డి నామినేషన్




**పుల్లలచెరువు, అక్టోబరు 23, ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రెంటపల్లికి చెందిన బోగోలు సుబ్బారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోముందుకు సాగుతానని, గ్రామాల అభివృద్ధికిప్రాధాన్యతనిస్తూ ప్రజాసేవకు అంకితమవుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల ప్రసాద్, ఉప్పాల హనుమంత్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాచర్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త**
రాచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 గౌతవరం ఫీడర్ పరిధిలోని గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా 24వ తేదీ (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ కె.బాలగురువయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# 10 ఎంపిటిసి స్థానాలకు 36 నామినేషన్లు

**రాచర్ల, అక్టోబర్ 23 ప్రభాతవార్త**
మండలంలోని 10 ఎంపీటీసీ స్థానాలకు 36 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె ధనుంజయరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈనెల 21 నుండి 23 వరకు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఇప్పటివరకు 36 నామినేషన్లు దాఖలు కాగా వాటిలో 28 టిడిపి, 6 వైసిపి, 1 జనసేన, 1 ఇండిపెండెంట్ అన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి సజావుగా ప్రశాంతంగా జరిగిందని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధిత అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె రామకోటయ్య, రాచర్ల ఎస్ఐ ఎం శివ తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# మూడవ రోజు 37నామినేషన్లు- రిటర్నింగ్ అధికారి




**యర్రగొండపాలెం, అక్టోబర్23, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మూడవ చివరిరోజు ఎంపీటీసీ సభ్యుల నామినేషన్లు కార్యక్రమం జరిగింది. నామినేషన్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారి బి.బాలునాయక్ ఆధ్వర్యంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. యర్రగొండపాలెం మండలంలో 18 ఎంపీటీసీ స్థానాలకు మూడవ రోజు గాను టిడిపి 23, వైసీపీ 12, బిజెపి 1, జనసేన 1 వేశారని ఈ నామినేషన్ ప్రక్రియలో మొత్తం 37మంది నామినేషన్ దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి బి.బాలునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో బండారు శ్రీనీవాసులు, డిప్యూటీ తహాశీల్దారు విజయ బాస్కర్, వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో తెలుగుదేశం శ్రేణులు ఉత్సాహంగా అధిక సంఖ్యలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వైసీపీ వచ్చినప్పటికి క్యూలో నిలబడి నామినేషన్లకు అవకాశం రాకపోవాడంతో వెనుతిరిగి వెళ్ళిపోయారు.

# ఎంపీటీసీ ఎన్నికలకు 28 నామినేషన్లు దాఖలు

## - ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.సుబ్బారావు



**వెలిగండ్ల, అక్టోబర్23, ప్రభాతవార్త**
మండలంలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నామినేషన్ల గడువు ముగిసే నాటికి మొత్తం 28 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ నుండి 19 నామినేషన్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 8 నామినేషన్లు జనసేన పార్టీ నుండి ఒక నామినేషన్ వచ్చిందని తెలిపారు. గన్నవరం ప్రాదేశికం నుండి ఐదు నామినేషన్లు, గుడిపాటిపల్లి ప్రాదేశికం నుండి మూడు నామినేషన్లు, హుస్సేన్‌పురం ప్రాదేశికం నుండి రెండు నామినేషన్లు, ఇమ్మడి చెరువు ప్రాదేశికం నుండి రెండు నామినేషన్లు, కొటాలపల్లి ప్రాదేశకం నుండి నాలుగు నామినేషన్లు, కంకణంపాడు ప్రాదేశికం నుండి మూడు నామినేషన్లు, మొగళ్లూరు ప్రాదేశికం నుండి రెండు నామినేషన్లు, పందువనాగులవరం ప్రాదేశికం నుండి రెండు నామినేషన్లు, పి.రాళ్లపల్లి ప్రాదేశికం నుండి రెండు నామినేషన్లు, వెలిగండ్ల ప్రాదేశికం నుండి మూడు నామినేషన్లు రాగా మొత్తం 10ప్రాదేశికాలు, తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ పార్టీ, జనసేన పార్టీల నుండి 28 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.సుబ్బారావు శుక్రవారం తెలిపారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్ వాసు, రెడ్డిగారి గంగాధర్, అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా జడ్పీటీసీ అభ్యర్థిగా సుబ్బారావు



**నాగులుప్పలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం వైకాపా జడ్పిటిసి అభ్యర్థిగా తగర్ష సుబ్బారావు తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందించారు. తొలుత ఆయన ముప్పాళ్ళ గ్రామం నుండి ర్యాలీతో నాగులపలపాడు చేరుకుని వైకాపా నాయకులతో మంతనాలు జరిపి అనంతరం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.



# మార్కాపురం వార్త



# నామినేషన్ వేసిన టిడిపి ఎంపీపీ అభ్యర్థి శాంతమ్మ



**కొనకనమిట్ల, అక్టోబర్23, ప్రభాతవార్త**
కొనకనమిట్ల ఎంపీపీ టిడిపి అభ్యర్థిగా గొట్ల గట్టు ప్రాదేశికం నుంచి కోలా శాంతమ్మ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. దివంగత మాజీ జెడ్పిటిసి పెరికే జయదేవ్ కుమార్ సతీమణి అయిన శాంతమ్మ టిడిపి నాయకులతో కలిసి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, నాయకులు పరిటాల సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

# రెబల్స్.. రెబల్స్ జడ్పిటీసీ, ఎంపీటీసీ.. దొందు.. దొందే



**నాగులుప్పలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**
ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో పాటు చిన్న పార్టీలో కూడా రెబల్స్ తాకిడి ఎక్కువగా ఉంది కూటమి ధర్మాన్ని పాటించకుండా ఎంపీటీసీ, జడ్పిటీసీలో జనసేన బిజెపి టిడిపి టిడిపి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేసుకుని జిల్లా చరిత్రలో అత్యధిక నామినేషన్లు వేసిన మండలం నాగులపప్పలపాడుగా గుర్తింపు పొందింది.

**జడ్పీటీసీ నామినేషన్‌లో ఎవరి దారి వారిదే :**
నాగులుప్పలపాడు మండల ఎంపీటీసీ మెంబర్ల నామినేషన్ ప్రక్రియలో తెలుగుదేశం జనసేన పోటాపోటీగా కొన్ని గ్రామాల్లో ప్రజలు రంగంలో దిగ్గా జిల్లా పరిషత్ జడ్పిటిసి తెలుగుదేశం బిజెపి నామినేషన్ దాఖలు చేశాయి అలాగే మండలంలో రెబల్ అభ్యర్థులు ఎక్కువగా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో తెలుగుదేశం బిజెపి జనసేన తో పాటు వైకాపా పార్టీ కూడా తలనొప్పులు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టాయి. విత్డ్రాయిలు స్క్రూట్నీల్ల నామినేషన్ ఎన్ని తీసుకురా గురవుతాయో ఎన్ని ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.

**19ఎంపీటీసీ స్థానాలకు 135 నామినేషన్లు**

**నాగులుప్పలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలకు 135 నామినేషన్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. స్క్రూట్ని విత్ డ్రాయింగ్స్ బి ఫారాలు ఈ కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభిస్తామని తెలిపారు.

# పెద్ద దోర్నాల మండలంలో మూడో రోజు 54 నామినేషన్లు

## - మూడు రోజుల్లో మొత్తం 107 నామినేషన్ల నమోదు



**పెద్దదోర్నాల, అక్టోబర్23, ప్రభాతవార్త**
పెద్ద దోర్నాల మండలంలో ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శుక్రవారం మూడో రోజు 54నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు మోహన్ రావు, ఎంపీడీవో ఎన్.విజయ, తాసిల్దార్ చర్చి అశోక్ కుమార్‌రెడ్డి తెలిపారు. దీంతో మూడు రోజులకు కలిపి మొత్తం 107 నామినేషన్లు నమోదైనట్లు వెల్లడించారు. ఇందులో టిడిపి 42, వైయస్సార్ కాంగ్రెస్ 55, బిజెపి 3, జనసేన 3, ఇండిపెండెంట్ నాలుగు నామినేషన్లు నమోదు అయినట్లు అధికారులు వివరించారు. ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు సందడి సందడితో వారి మద్దతుదారులు వచ్చి నామినేషన్లు వేశారు. నామినేషన్ కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్సై జె.నాగరాజు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో ఎన్నికల అధికారులు నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా ముగిసింది. మూడు రోజుల్లోనే 107 నామినేషన్లు నమోదు కావడంతో మండలంలోని ఎంపీటీసీ స్థానాల ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన శనివారం జరగనుంది. ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్క్రూటీనీ ఆధారాలతో తెలియజేసుకోవచ్చని అధికారులు తెలిపారు.





# దోర్నాలకు కందుల రామిరెడ్డి.. ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు

## - జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ అనంతరం దోర్నాలకు రాక





**పెద్దదోర్నాల, అక్టోబర్23, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండల టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి కందుల రామిరెడ్డి నామినేషన్ వేసిన అనంతరం శుక్రవారం దోర్నాలకు చేరుకోవడంతో దోర్నాల మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన రాక సందర్భంగా నాయకులు, అభిమానులు, అనుచరులు ఉత్సాహం ప్రదర్శించారు. దోర్నాల మండల జడ్పీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా కందుల రామిరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన రాక రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కూటమి నాయకులు ఆయనకు స్వాగతం పలికి తమ మద్దతును తెలియజేశారు. పెద్దదోర్నాల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పూజలు నిర్వహించి కందుల రామిరెడ్డికి ఆశీస్సులు అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయి. అభ్యర్థుల నామినేషన్లు, నాయకుల సమావేశాలు, కార్యకర్తల సమీకరణతో ఎన్నికల వాతావరణం నెలకొంది. రానున్న రోజుల్లో ప్రచార కార్యక్రమాలు మరింత వేగవంతం కానున్నాయి. కందుల రామిరెడ్డి రాకతో దోర్నాలలో టీడీపీ శ్రేణుల్లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నామినేషన్లకు అడ్డంకులుంటే తక్షణమే స్పందించాలి!

## - అభ్యర్థులకు భద్రత కల్పించాలి

## - అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



**మార్కాపురం, అక్టోబరు 23, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం విజయ సునీత తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, అడ్డంకులు సృష్టించినట్లు ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించాలని సంబంధిత అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది వెంటనే ఫిర్యాదుదారులను ఫోన్ ద్వారా సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువు శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేసుకునేలా సంబంధిత రిటర్నింగ్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన చోట వ్యక్తిగత పోలీసు భద్రత కల్పించాలని జిల్లా ఎస్పీని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ ప్రతి అభ్యర్థి హక్కులకు భరోసా కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసే వరకు అన్ని కేంద్రాల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# అడ్డుకునేది వాళ్లే.. అభ్యర్థులుగా వచ్చేదీ వాళ్లే..!

## - కూటమి నేతలపై దద్దాల నారాయణయాదవ్ తీవ్ర ఆరోపణలు

## - ఐదు మండలాల వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థుల జాబితా విడుదల



**కనిగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త**
నామినేషన్ల ప్రక్రియలో కూటమి నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని వైసీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆరోపించారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటూ.. మరోవైపు ఆ పార్టీ తరఫున అభ్యర్థులుగా నామినేషన్లు వేస్తున్నారని విమర్శించారు. పోలీసుల సహకారంతో ఈ వ్యవహారం సాగుతోందని ఆరోపిస్తూ, ఎన్నికల అధికారులు దీనిపై దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి, పామూరు, హనుమంతునిపాడు, కనిగిరి, వెలిగండ్ల మండలాలకు సంబంధించిన వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థుల జాబితాను దద్దాల నారాయణ యాదవ్ వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ జాబితాను సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారం చేశారు. నామినేషన్ల ప్రక్రియలో జరుగుతున్న పరిణామాలపై ఎన్నికల అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎంపీటీసీ ఎన్నికలకు 55 నామినేషన్‌లు

**సీఎస్‌పురం, అక్టోబర్23, ప్రభాతవార్త**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న ఎంపీటీసీ ఎన్నికలకు 55 నామినేషన్ లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే శ్రీనివాసరావు తెలిపారు. మండలం లో ని 13 ఎంపీటీసీ ల పరిధిలో పార్టీల వారీగా వచ్చిన నామినేషన్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నల్లమడుగుల టిడిపి 1, వైసీపీ 1, మొత్తం 2, అరివేముల టిడిపి 1, వైసీపీ 1, మొత్తం 2, బోయమడుగుల టిడిపి 5, వైసిపి 2, ఇండిపెండెంట్ 1, మొత్తం 8, రేగులచెలక టిడిపి 1, వైసీపీ 1, మొత్తం 2, రెడ్డిగారి కొత్తపల్లి టిడిపి 2, వైసిపి 1, మొత్తం 3, ఉప్పలపాడు టిడిపి 3, వైసిపి 2, బిజెపి 1, మొత్తం 6, సీఎస్‌పురం 2 ప్రాదేశికం టిడిపి 2, వైసిపి 1, సిపిఎం 1, జనసేన పార్టీ 1, మొత్తం 5, సిఎస్పురం1 ప్రాదేశికం టిడిపి 2, వైసిపి 2, జనసేన పార్టీ 1, మొత్తం 5, కోవిలంపాడు వైసిపి 1, జనసేన పార్టీ 2, మొత్తం 3, చెన్నపు నాయునిపల్లి టిడిపి 6, వైసీపీ 1, జనసేన పార్టీ 1, ఇండిపెండెంట్ 1, మొత్తం 9, పెద్ద గోగులపల్లి టిడిపి 3, వైసీపీ 1, ఇండిపెండెంట్ 1, మొత్తం 5, డీజీ పేట టిడిపి 2, వైసీపీ 1, మొత్తం 3, పెద్ద రాజుపాలెం టిడిపి 1, వైసీపీ 1 మొత్తం 2 నామినేషన్ లు వచ్చినట్టు చెప్పారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన వైసీపీ మహిళా అభ్యర్థులు

**పుల్లలచెరువు, అక్టోబరు 23, ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండల కేంద్రంలో ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, దాడుల ఆరోపణలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు దౌర్జన్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్రంలో రౌడీ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరుతూ వైసీపీ మహిళా అభ్యర్థులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో హింస, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. కుట్ర రాజకీయాలకు చంద్రబాబు పితామహుడిగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరగాల్సి ఉండగా, అధికార పార్టీ నేతల తీరుతో భయాందోళనల పరిస్థితులు నెలకొంటున్నాయని ఆరోపించారు.

**మండల చరిత్రలో ఎన్నడూ లేని పరిస్థితులు :**
పుల్లలచెరువు మండలం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల సందర్భంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం చూడలేదని లింగంగుంట్ల రాములు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థులకు స్వేచ్ఛగా ఓటు వేసుకునే వాతావరణం ఉండాలని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. రాజకీయ ఆధిపత్యం కోసం దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను ఆయన ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు ఉండకూడదని స్పష్టం చేశారు.

**రౌడీ రాజకీయాలకు స్వస్తి పలకాలి :**
రాష్ట్రంలో టీడీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు ఆరోపించారు. గ్రామాల్లో భయాందోళనలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని, ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ కల్పించడంతో పాటు, ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా నామినేషన్లు, ఎన్నికల



ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారు :**
రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా తగిన సమాధానం చెబుతారని లింగంగుంట్ల రాములు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా దళితులు, మహిళా అభ్యర్థులు భయపడకుండా ఎన్నికల్లో పాల్గొనేలా అధికారులు భరోసా కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కాపాడుతూ దాడులకు పాల్పడినట్లు వచ్చే ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, రాజకీయ స్వేచ్ఛ కల్పించాల్సిన అవసరం ఉందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో హింసకు తావులేకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే రాజకీయ పోటీ సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎంపీపీ అభ్యర్థి సత్తిరెడ్డి, కోర్లకుంట జానకి రఘు, భుమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ వాగ్య నాయక్, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ అజయ్‌కుమార్



**పామూరు, అక్టోబర్23, ప్రభాతవార్త**
పామూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీల నామినేషన్ కార్యక్రమాన్ని కనిగిరి ఆర్డీవో తోట అజయ్ కుమార్ శుక్రవారం నాడు పరిశీలించారు. రిటర్న్ అధికారి జి.శ్రీనివాసరెడ్డి తాసిల్దార్ ఆనాటి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవో షేక్ హజరత్‌అలీ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ఇచ్చే ప్రతి అప్లికేషను రిజెక్ట్ చేయకుండా తీసుకోవాలని స్క్రూట్నీలో తప్పిదాలుంటే తిరస్కరించవచ్చని ఆర్డీవో తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలని ఆయన కోరారు.



## ఇక ఒంగోలు జోయాలుక్కాస్‌లో మెరువనున్న
# బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో

**ఒంగోలు, 23 అక్టోబర్**



జోయాలుక్కాస్ ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ ఒంగోలులోని ఉన్న తమ షోరూమ్‌లో అక్టోబర్ 23 నుండి బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో ఆంధ్రప్రదేశ్‌ను మెరిపించడానికి సిద్ధమైంది. ఎంతోఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది. పెళ్లిళ్ళకువాడే అద్భుతమైన నగల సెట్‌ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందు బాటులో ఉంటాయని జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, యండి డాక్టర్ జోయాలుక్కాస్ అన్నారు. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేదివజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి. ఆంధ్రప్రదేశ్‌మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగల సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, ప్రత్యేకత మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లనుకనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది."ఈ సందర్భాన్నిపురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్షరూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతివినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింతమెరుపును జోడిస్తుంది. అత్యంతప్రత్యేకంగా నిర్వహించబడుతున్న బ్రిలియన్స్డైమండ్ జ్యువెలరీ షో ఒంగోలు షోరూమ్‌లో ఈనెల 23 నుండి నవంబర్ 8 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ముక్క విలాసం, ప్రేమ మరియు కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుంది.

## ముగిసిన ఎంపీటీసీ నామినేషన్లు

**ఉలవపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని ఎంపీటీసీ నామినేషన్ల చివరి రోజు 33 దాఖలయ్యాయి. మొదటి రెండు రోజుల్లో 40 నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 73కు చేరింది. వీరిలో తెలుగుదేశం మద్దతుదారులు 36, వైసీపీ 33, సిపిఐ(ఎం) 2, బి సి వై 1, ఇతరులు 1, నామినేషన్లు దాఖల య్యాయని ఆర్ఓ సురేష్ నాయుడు తెలిపారు.

## మంత్రి సమక్షంల టిడిపిలో చేరిన 30 కుటుంబాలు

**కొరిసపాడు, అక్టోబరు 23, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొరిసపాడు గ్రామం లోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన 30కుటుంబాల వారు శుక్రవారం ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన మంగళ పూడి రాజశేఖర్ రెడ్డి,దండు శివరామ కృష్ణారెడ్డి,గోలి గంగా ప్రసాదు, కొప్పోలు కోటేశ్వరరావు,యలగాల రాఘవయ్యలు గతంలో తాము కొనసాగుతున్న పార్టీలను వీడి మంత్రి క్యాంప్ ఆఫీసులో టిడిపిలో చేరారు .వీరి వెంట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింబోతుల సత్యనారాయణ, ఎడం భవాని ప్రసాదరెడ్డిలు ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట మండల కేంద్రంలోని కొరిసపాడులోఈ చేరికలు మండలంలో చర్చనీయాం శంగా మారింది.

## కొరిసపాడు వైసిపి జెడ్‌పిటిసి అభ్యర్థిగా విక్రం శ్రీదేవి

**కొరిసపాడు, అక్టోబరు 23, ప్రభాతవార్త**



కొరిసపాడు జడ్పిటిసి స్థానానికి వైసిపి అభ్యర్థిగా పమిడిపాడు గ్రామానికి చెందిన విక్రం శ్రీదేవి శుక్రవారం తన నామి నే షన్‌ను జిల్లా కేంద్రంలో అధికారులకు సమర్పించారు. గతంలో ఈమె తండ్రి జాగర్లమూడి రాఘవరావు 89 నుంచి 94 దాకా అద్దంకి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వున్నారు. శ్రీదేవితో పాటు బొద్దు వాని పాలెం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి తేజస్విని కూడా నామినేషన్ ను దాఖలు చేశారు. వీరి వెంట రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రచార కార్యదర్శి కోయి అంకారావు ఉన్నారు.

## అశోక్‌ను సత్కరించిన కార్పెంటర్స్ యూనియన్

**అద్దంకి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



అద్దంకి మున్సిపల్ ఛైర్మన్ టిడిపి అభ్యర్థి కాకాని అశోక్‌ను అద్దంకి కార్పెంటర్స్ అసోసియేషన్ నేతలు స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామారావుతోపాటు యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## అద్దంకిలో జోరుగా ఎంపిటిసిలకు నామినేషన్‌లు

**అద్దంకి, అక్టోబరు 23, ప్రభాతవార్త :**

అద్దంకి మండలంలోని ప్రాదేశిక నియోజకవర్గాలకు శుక్రవారం జోరుగా నామినేషన్‌లు పడ్డాయి.





మొత్తం 99మంది నామినేషన్‌లు దాఖలు చేశారు. టిడిపి నుండి 46, వైసిపి నుండి 46, స్వతంత్ర అభ్యర్థులు 5, జనసేన 1, ఆప్ నుండి ఒకరు, నామినేషన్‌లు దాఖలు చేశారు. కలవకూరు నుండి ప్రశాంత్‌రెడ్డి, జార్లపాలెం నుండి శంకరరావు, శంఖవరప్పాడు నుంచి ప్రసన్నలక్ష్మి, గోగులమూడి యోగేశ్వరి, వెంపరాల నుండి రామాంజమ్మ, చినకొత్తపల్లి నుండి నాగమల్లేశ్వరి, ధర్మవరం నుంచి





శ్రీనివాసరావు, కలవకూరు నుంచి జెమ్స్, మోదేపల్లి నుంచి పున్నారావు, సింగరకొండపాలెం నుండి గొట్టిపాటి రమాదేవి, బొమ్మనంపాడు నుండి గోరంట్ల శివాజీలు నామినేషన్‌లు దాఖలు చేసిన వారిలో వున్నారు.

## అద్దంకి జడ్‌పిటిసి నుండి 5 నామినేషన్‌లు

**అద్దంకి, అక్టోబరు 23, ప్రభాతవార్త :**

అద్దంకి జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం నుండి 5 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. టిడిపి నుండి మానం మోహన్‌దాస్, ఆయన సతీమణి సరిత నామినేషన్ వేయ్యగా, వైసిపి నుండి ప్రభాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలు నామినేషన్‌లు దాఖలు చేశారు.

## సంతమాగులూరు మండలంలో ఎంపీటీసీ స్థానాలకు 53 నామినేషన్లు..

### - వైఎస్సార్‌సీపీ 23, టీడీపీ 17, జనసేన 5, స్వతంత్రులు 7, బీజేపీ 1

**సంతమాగులూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సంతమాగులూరు మండలంలో ఎంపీటీసీ స్థానాలకు శుక్రవారం మొత్తం 53 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో వైఎస్సార్‌సీపీ తరఫున 23, తెలుగుదేశం పార్టీ తరఫున 17, జనసేన పార్టీ తరఫున 5, స్వతంత్ర అభ్యర్థులుగా 7, బీజేపీ తరఫున ఒకరు నామినేషన్లు సమర్పించారు. పార్టీలు, గ్రామాల వారీగా అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, గమ్మిడి విజయలక్ష్మి (కామేపల్లి), గామిడి పుష్పవతి (కామేపల్లి), పారితల సుధారాణి (పుట్టవారిపాలెం), కావూరి అంకమారావు (మక్కినవారిపాలెం), పారితల వెంకాయమ్మ (పపరిటాలవారిపాలెం), కరస్వామి స్వాతి (సంతమాగులూరు), కొండారెడ్డి జనమ్మ (సంతమాగులూరు), మాదాల త్రివేణి (పాతమాగులూరు), జువ్విగుంట రామ్మోహన్ (సంతమాగులూరు), మేరుగుపల్లి నాగరాజు (సంతమాగులూరు), సన్నెబోయిన గురుబ్రహ్మం (పుట్టవారిపాలెం), పొత్తూరి పెద్ద పోలేరు (కుందురు), మాలింపాటి హనుమంతరావు (తంగెడుమల్లి), మండా కుమారి (ఏల్చూరు), దేవరపల్లి ముత్యాలమ్మ (ఏల్చూరు), పరివేముల అరుణ (ఏల్చూరు), దుడ్డు మరియమ్మ (సజ్జాపురం). వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, పెరుమాళ్ల రాణిరాజు (తంగెడుమల్లి), ఎండూరి శారద (ఏల్చూరు), షేక్ హుస్సేన్ (కొమ్మాలపాడు), గుంజి శ్రీనివాసరావు (మక్కెనవారిపాలెం), తుళ్లూరి విజయకుమారి (పరిటాలవారిపాలెం), షేక్ ఆక్వా (ఏల్చూరు), బల్లా పార్వతి (ఏల్చూరు), గుంటూరు వెంకట సుజాత (పరిటాలవారిపాలెం), కొల్లి విజయలక్ష్మి (కొప్పరం), సందిపోగు చిరంజీవి (తంగెడుమల్లి), షేక్ కుందుర్తి బి. సైదా (కొమ్మాలపాడు), గుడిసె ఆనందరావు (ఏల్చూరు), ఒగిపోయిన వీరయ్య (పుట్టవారిపాలెం), జష్టి ఆదిలక్ష్మి (కామేపల్లి), మాదాల సుమతి (పుట్టవారిపాలెం), షేక్ ఖాదర్ మస్తాన్ (కొమ్మాలపాడు), మేరుగుమల్లి అంకమారావు (సంతమాగులూరు), గుంజి శ్రీనివాసరావు (మక్కినవారిపల్లి), కొండెద్దు కోటేశ్వరమ్మ (సంతమాగులూరు), ఒగిపోయిన వీరయ్య (కొప్పరం ), గద్దం పార్వతి (గ్రామం వివరాలు అందలేదు), పోపూరి వెంకయ్య (వెల్లలచెరువు), గుర్రం కుమారి (సంతమాగులూరు). జనసేన పార్టీ అభ్యర్థులు షేక్ నాగమణి (కామేపల్లి), గుంటూరు మల్లేశ్వరరావు (మామిళ్లపల్లి), గాలి లక్ష్మీనారాయణ (మిన్నెకల్లు), షేక్ బాజీ (ఏల్చూరు), షేక్ బాజీ (ఏల్చూరు). స్వతంత్ర అభ్యర్థులు మందా కోటేశ్వరమ్మ (ఏల్చూరు), మల్లెల నరసయ్య (ఏల్చూరు), గుంజరి మేరీ (ఏల్చూరు), దేవరపల్లి నాగలక్ష్మి (ఏల్చూరు), మాదాల సుమతి (పుట్టవారిపాలెం ), మర్లపాటి శేషయ్య (తంగెడుమల్లి), గుంజి అంకమారావు (మక్కెనవారిపాలెం). బీజేపీ అభ్యర్థి, తీవ్రపల్లి నాగలక్ష్మి (ఏల్చూరు). మండలంలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలవడంతో ఎంపీటీసీ ఎన్నికలపై రాజకీయ ఆసక్తి నెలకొంది.

## భారీ ర్యాలీతో టిడిపి అభ్యర్థి నామినేషన్

**కొత్తపట్నం, అక్టోబర్ 23. ప్రభాతవార్త**



మండల ప్రాదేశిక సభ్యునికి నేడు చివరిరోజు కావడంతో అధికార తెలుగుదేశం పార్టీ ఎంపీపీ అభ్యర్థిగా భావిస్తున్న పిన్ని ఝాన్సీ నామినేషన్ దాఖలు చేశారు. తొలుత కే పల్లెపాలెం నుండి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు కార్యాలయం నుండి నామినేషన్ కేంద్రం వరకు మండల తెలుగు యువత అధ్యక్షులు పిన్ని దేవప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసరావు, పిన్ని నరసింహారావు, చాపల జాలరాం, పేరయ్య గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సైకం కోటయ్య తో పాటు మాజీ గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు తెలుగుదేశం కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు అందరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ

### - జిల్లా లీగల్ కం ప్రొబిషన్ అధికారి బి.రత్న ప్రసాద్

**దర్శి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా స్థాయి మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ కం ప్రొబిషన్ అధికారి బి. రత్న ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. డిబి ఆర్ సి స్టేట్ కో ఆర్డినేటర్ ఎం హేమలత, డిబి ఆర్ సి స్టేట్ ఓఎల్సి కోఆర్డినేటర్ డి.అమల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి బి ఆర్ సి ఏరియా కోఆర్డినేటర్, గుంటూరు నాగమణి, తిరుపతమ్మ, మనోహరి న్యాయ నిపుణులు, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు ఇస్తారా వెంకాయమ్మ, బల్లికురవ తిరుపతమ్మ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## దర్శి 41, ముండ్లమూరు 39లలో నామినేషన్ దాఖలు

**దర్శి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఎంపీటీసీ నామినేషన్ లు సందర్భంగా మూడురోజులు నామినేషన్ లు కొనసాగగా చివరి రోజు మూడో రోజు శుక్రవారం నామినేషన్ గడువు ముగియడంతో దర్శి మరియు ముండ్లమూరు మండలాలలో పలు పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దర్శి మండలంలో మొత్తం 41 మంది ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేయగా. వీరిలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులు 34 మంది నామినేషన్ వేశారు. అదే విధం గా వైసిపి ఎంపీటీసీ అభ్యర్థులు ముగ్గురు నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా జనసేన ఎంపీటీసీ అభ్యర్థులు ముగ్గురు నామినేషన్ లు దాఖలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థులు ఒక్కరూ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తంగా దర్శి మండలంలో 41 మంది ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

### ముండ్లమూరులో 39 నామినేషన్ దాఖలు:

ముండ్లమూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా మూడు రోజులు పాటు నామినేషన్ గడువు ఉండటంతో చివరి రోజు శుక్రవారం గడువు ముగిసింది. మండలం లో మొత్తం మీద 39 మంది ఎంపిటిసి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా. వీరిలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులు 29 మంది నామినేషన్ లు దాఖలు చేశారు. అదేవిధంగా వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులు 6 మంది నామినేషన్ లు దాఖలు చేశారు. అదేవిధంగా జనసేన ఎంపీటీసీ అభ్యర్థులు ఇద్దరు నామినేషన్ లు దాఖలు చేశారు. అదేవిధంగా ఇండిపెండెంట్ ఎంపీటీసీ అభ్యర్థులు ఇద్దరు నామినేషన్ లు దాఖలు చేశారు. మొత్తం మీద మండలంలో 39 ఎంపిటిసి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అని ముండ్లమూరు స్పెషల్ ఆఫీసర్ హనుమంతు రావు. దర్శి ఎంపీడీఓ కల్పన లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల కేంద్రం దగ్గర మండల స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు నామినేషన్లు స్వీకరించగా దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ. ముండ్లమూరు ఎస్సై కోటేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముండ్లమూరు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## కురిచేడులో 40నామినేషన్లు

**కురిచేడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



మండలంలోని 12 ఎంపీటీసీ సెగ్మెంట్‌లకు గాను మొత్తం 40నామినేషన్లు దాఖల య్యాయి. తొలి రోజు ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కాగా, రెండో రోజు, మూడో రోజు అయిన శుక్రవారం నాడు నామి నేషన్లు ఊపందుకున్నాయి. వీటిలో టీడీపీ 27, వైకాపా 8, జనసేన 5 నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## నామినేషన్ కేంద్రం వద్ద సీఐ, ఎస్సైలు బందోబస్తు

**సంతనూతలపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు నామినేషన్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఒంగోలు రూరల్ సీఐ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్ బాబు, పోలీస్ సిబ్బంది శాంతి భద్రతలను పర్యవేక్షించారు. నామినేషన్ లు భాగంగా సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఎంట్రన్స్ ఎస్ఎస్సి కార్యాలయం సమీపంలోని ముఖద్వారం వద్ద ప్రత్యేకంగా పోలీస్ సిబ్బంది టెంటు వేసి బందోపోస్తును పర్యవేక్షించారు. సిఐ శేషగిరిరావు ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియలో భాగంగా పార్టీల నేతలకు పలు సూచనలు ఇచ్చారు. ఒక్కొక్క అభ్యర్థి నామినేషన్ దాఖలకు ముగ్గురుకు మాత్రమే లోపలికి అనుమతి ఇచ్చారు. రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.రవి ఆధ్వర్యంలో, ఏఆర్ఓ, ఎంపీడీవో డి.సురేష్‌బాబులు ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్, తదితర ప్రత్యేక చర్యలు చేపట్టారు. నామినేషన్ల పరిశీలనకు ఆర్డబ్ల్యూఎస్ మండల అసిస్టెంట్ ఇంజనీర్ బి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో మండల పరిషత్తు, సచివాలయ సిబ్బంది నామినేషన్ల చెకింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. నామినేషన్ల ముగింపు సందర్భంగా శుక్రవారం నాడు భారీగా టిడిపి, వైసిపి, బిజెపి, జనసేన పార్టీ నేతలు నామినేషన్లు దాఖలు చేశారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి ఎంపీపీ అభ్యర్థి ఎనికపాడు కు చెందిన ఎన్ఆర్ఐ. విక్రం తారాబాయ్ సంతనూతలపాడు కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తదుపరి మండలంలోని ఎనికపాడు, సంతనూతలపాడు ఒకటవ సెగ్మెంట్కు కు మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి తరఫున ఎంపీటీసీ అభ్యర్థినీలు గా నామినేషన్‌ను వేశారు. మండల కేంద్రమైన సంతనూతలపాడు లో వైసీపీ తరఫున సంతనూతలపాడు రెండవ సెగ్మెంట్కు ఎంపీటీసీ అభ్యర్థి గా మాజీ జడ్పిటిసి. దుంపా రమణమ్మ, సంతనూతలపాడు ఒకటవ సెగ్మెంట్ కు వైసిపి తరపున ఎంపీటీసీ అభ్యర్థినీ గా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. శరత్ బాబు సతీమణి వాసవి క్లబ్ మాజీ అధ్యక్షురాలు గ్రంధి వెంకటలక్ష్మి నామినేషన్లు వేశారు.

## అక్రమ మద్యం, నగదులుపై ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ముమ్మర తనిఖీలు

**సంతనూతలపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



స్థానిక సంస్థల కు సంబంధించి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంతనూతలపాడు మండలంలో శుక్రవారం నాడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు మండల పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వీరాంజనేయులు, ఏఎస్ఐ బి.ప్రసాదరావు తదితర బృందం మండలంలోని ఎండ్లూరు డొంక జంక్షన్ వేములపాడు, తదితర గ్రామాల్లో ముమ్మరంగా అక్రమ మద్యం, నగదులపై వెహికల్ చెకింగ్ చేపట్టారు. రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ బి. రవి ఆధ్వర్యం లో ఏ ఆర్ ఓ. ఎంపీడీవో. డి సురేష్ బాబు లు ఆదేశాల మేరకు వీరు ఫ్లయింగ్ నిర్వహిస్తున్నారు.

## బొడ్డువారిపాలెం ఎంపీటీసీ అభ్యర్థిగా బాలినేని నామినేషన్

**సంతనూతలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు మండల బిజెపి అధ్యక్షులు బాలినేని కళ్యాణ్‌రెడ్డి మండలంలోని బొడ్డువారిపాలెం ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్. డాక్టర్ బి.రవికి బాలినేని నామినేషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంకె సుబ్బారావు, మౌనికరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి టిడిపి తరపున నామినేషన్ వేసిన బత్తుల అంజమ్మ

**సంతనూతలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**



ఒంగోలులో శుక్రవారం నాడు సంతనూతలపాడు మండల ఎస్సీ మహిళ రిజర్వుడు జడ్పిటిసిగా మండలంలోని ఎండ్లూరు అంబేద్కర్ నగర్ కు చెందిన బత్తుల అంజమ్మ నామినేషన్ వేశారు. బాపట్ల పార్లమెంట్ బిజెపి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు బత్తుల ఆనంద్ కుమార్ సతీమణి అంజమ్మ. జడ్పిటిసి స్థానానికి టిడిపి క్రియాశీలక సభ్యురాలు అయినా తన సతీమణి అంజమ్మకు సీటు కేటాయించాలని ఇటీవలే బిజెపి నేత బత్తుల ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే విజయ్ కుమార్ కలసి వినతిపత్రం అందజేశారు.

## ఎమ్మెల్యే విజయ్‌కుమార్ నాయకత్వంలో తారాబాయ్ నామినేషన్

**సంతనూతలపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ నాయకత్వంలో శుక్రవారం నాడు సంతనూతలపాడులో మండల టిడిపి ఎంపీపీ అభ్యర్థిని విక్రమ్ తారాబాయ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నామినేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం నుండి గ్రామంలో పలు వీధుల గుండా ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం వరకు వీరు ర్యాలీ నిర్వహించారు. టిడిపి ఎంపీపీ .అభ్యర్థిని ఎన్నారై విక్రమ్ తారాబాయ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ముమ్మర అభివృద్ధిసంక్షేమం జరుగుతున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు. రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో టిడిపి ఎంపీటీసీ. అభ్యర్థిని తారాబాయ్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో. రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.రవికి మండలంలోని ఎనికపాడు, సంతనూతలపాడు ఒకటో సెగ్మెంట్ కు రెండు కేంద్రాలకు సంబంధించి ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నారై విక్రమ్ తారాబాయ్ నామినేషన్ను దాఖలు చేశారు. ఏఆర్ఓ. ఎంపీడీవో బి.సురేష్ బాబులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటు టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన రంప తోటి అంకారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి మార్పుడి జనార్దన్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, సంతనూతలపాడు గ్రామ టిడిపి షేక్ నాయబ్, టిడిపి నాయకులు బివై.ప్రసాద్, పిఎన్ఎస్ చౌదరి, ఎన్ మాధవిలత, ముప్పరాజు గణేష్, విక్రం రాఘవ, బొడ్డపాటి చంద్రశేఖర్, చిట్టంశెట్టి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్ బాబు, కుంచాల ఆంజనేయులు, నువ్వల శ్రీనివాసరావు, కట్టా సుబ్బారావు, విక్రమ్ రాఘవ, పుట్టా సాంబశివరావు, నల్లూరి గోపి, ఎం.ప్రసాద్, రామకృష్ణారెడ్డి, శ్రీరామమూర్తి, అనిల్ కుమార్, నల్లగట్ల సుబ్బారావు, వలేటి తిరుపతి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**వలేటివారిపాలెం, ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండల కేంద్రంలో గురువారం జరిగిన అల్లర్లను దృష్ట్యా సబ్ కలెక్టర్. హిమవంశి ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి రిటర్నింగ్ అధికారిని వివరణ అడగగా ఎంపీటీసీ స్థానాలు మొత్తం 67 నామినేషన్లు దాక లేనట్లు ఆయన తెలియజేశారు.

## ఈదుమూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్స్



**నాగులుప్పలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి, ఎం ముప్పాల, మట్టిగుంట గ్రామాల ఈధుమూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభర్ధులుగా.. పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ మేరుగ నాగార్జునల ఆశీర్వాదం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమనులు కార్యకర్తలు సహకారంతో శుక్రవారం మండల కేంద్రమైన నాగులుప్పలపాడు ఎంపీడీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావుకి వరుసగా... ..లంబు పూర్ణచంద్రరావును పార్టీ సీనియర్ నాయకులు కూనం పూర్ణచంద్రరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు పోలినేని కోటేశ్వరావు బలపరచగా.. లంబు సుబ్బయ్యను జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కుమ్మారి సుధాకర్ రావు జిల్లా ఆర్టీఐ వింగ్ కార్యదర్శి అక్కి సాంబశివరావు లు బలపర్చగా ..మొలతోటి వెంకటేశ్వర్లు ను గ్రామం పార్టీ అధ్యక్షులు యడవల్లి మోహన్ రావు, రాచూరి శ్రీనివాసరావు లు బలపరచటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యానిర్వాహక అధ్యక్షులు కొమ్మూరి కనకారావు పాల్గోనాటం జరిగింది. ఈదుమూడి ఎం ముప్పాల మట్టిగుంట గ్రామాల సెగ్మెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో కోలహంగా పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలు చించి వేసారంటూ సిపిఎం ధర్నా



**పామూరు, అక్టోబర్23, ప్రభాతవార్త**

పామూరు మండలంలో ఆర్టమిక సామ్రాజ్యం కొనసాగుతుందని అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు గుండాగిరిని ప్రజలు క్షమించరని జిల్లా సిపిఎం కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మండిపడ్డారు. శుక్రవారం నాడు స్థానికి సిఎస్పురం రోడ్డు నందు సిపిఎం కార్యకర్తలతో ఆయన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపీటీసీలకు నామినేషన్ వేసేందుకు వెళుతున్న సిపిఎం అభ్యర్థులు చేతుల్లో నామినేషన్ చించివేశారని ఆరోపించారు. ఎన్నికల్లో నిలబడి ప్రజలు ఓట్లతో గెలవాలేకాని దౌర్జన్యాలు దాడులకు దిగి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటం సిగ్గుచేటన్నారు. నామినేషన్ పత్రం చించివేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలని వామపక్ష అభ్యర్థుల నామినేషన్ను వేయించాలని అధికారులను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందన్నారు. మహిళలను చూడకుండా వారిపై దాడి చేయడం దుర్మార్గపుచర్యగా అభివర్ణించారు. పామూరులో మూడు రోజుల నుండి ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలు చూస్తే బీహార్‌ను తలపించే విధంగా అరాచకాలు జరుగుతున్నాయని ఈ విషయాలను ఎలక్షన్ కమిషన్‌కుకలెక్టర్‌కు తెలియపరుస్తామన్నారు.

## పామూరు మండలంలో18 ఎంపీటీసీలకు 66 నామినేషన్లు



**పామూరు, అక్టోబర్23, ప్రభాతవార్త**

పామూరు మండలంలో మూడవ రోజు అభ్యర్థుల నుండి 20 నామినేషన్ దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి జి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మూడు రోజుల నుండి 66 మంది వివిధ పార్టీలకు చెందిన వారు నామినేషన్ వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ 53 నామినేషన్లు వైఎస్ఆర్సిపి ఏడు నామినేషన్లు, జనసేన రెండు, ఇండిపెండెంట్గా నలుగురు అభ్యర్థులు నామినేషన్ సమర్పించారన్నారు. శనివారం నాడు జరగబోయే స్క్రూటిన్నికి అభ్యర్థులు నామినేషన్ పత్రం రసీదు కచ్చితంగా తీసుకురావాలని అభ్యర్థితో పాటు ఇరువురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ లో సరైన పత్రాలు సమర్పించకపోయినా తప్పులు ఉన్న రిజెక్ట్ చేయడం జరుగుతుందని తిరస్కరించబడిన నామినేషన్ల పై ఆర్డీవో కు అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉందన్నారు. తిరస్కరించబడిన నామినేషన్లు ఆర్డీవో అప్పీల్లో సక్రమమని తేలితే 26వ తేదీ తమకు అందజేయాలన్నారు. 27వ తేదీ పోటి నుంచి తప్పుకునేవారు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉందని అన్నారు. 27వ తేదీ సాయంత్రం మండలంలోని 18 స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తామని రిటర్నింగ్ అధికారి జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## గిరిజనుల సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రటరీ మురళీధర్ ఆరా

### - తుమ్మలబైలులో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయంపై చెంచు గిరిజనులతో చర్చ



**పెద్దదోర్నాల, అక్టోబర్23, ప్రభాతవార్త**

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి. మురళీధర్ తుమ్మలబైలులో చెంచు గిరిజనులతో శుక్రవారం చర్చించారు. పెద్ద దోర్నాల మండలం లో రెండో రోజు పర్యటనలో భాగంగా తుమ్మల బైలు గిరిజనగుడాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సెక్రెటరీ మురళీధర్ విద్య, వైద్యం, ఆరోగ్యం, జీవనోపాధులు, వ్యవసాయం తదితర అంశాలపై గిరిజనుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాలు, వైద్య సేవలు, ఆరోగ్య పరిరక్షణ, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిసింది. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి జీవనోపాధికి సంబంధించిన పరిస్థితులను తెలుసుకునేందుకు ఆయన గిరిజనులతో మాట్లాడారు.అనంతరం చెంచు గిరిజనులు సాగుచేసిన మామిడి తోటను ప్రిన్సిపల్ సెక్రటరీ డి. మురళీధర్ పరిశీలించారు. గిరిజనులు వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందుతున్న తీరును పరిశీలిస్తూ, వారి సాగు వివరాలను తెలుసుకున్నారు. గిరిజన కుటుంబాలకు వ్యవసాయం ద్వారా ఆదాయం పెంపొందించుకునే అవకాశాలు, జీవనోపాధుల అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఈ పర్యటనలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆర్డిటి సంస్థ గిరిజనుల జీవనోపాదులను మెరుగుపరచడానికి ఏర్పాటుచేసిన ఉపాధి సెంటర్ల ను పరిశీలించారుగిరిజనుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వారి అవసరాలను గుర్తించడం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం ఈ పర్యటనలో ముఖ్యాంశాలుగా నిలిచాయి. ప్రిన్సిపల్ సెక్రెటరీ మురళీధర తో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట అధికారి పి. వి నాయుడు, గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



## పొదిలి మండల పరిషత్ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు

### - నామినేషన్ల స్వీకరణ మూడో రోజు ప్రశాంతం

### - ఎస్సై సూరెడ్డి రాజేష్





**పొదిలి, అక్టోబర్23, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మూడవ రోజు ఎంపీపీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొదిలి మండల పరిషత్ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై సూరెడ్డి రాజేష్ తెలిపారు.ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చూసేందుకు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రం సమీపంలో అనవసరంగా గుమిగూడకుండా చర్యలు తీసుకుంటూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారు.ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల ప్రకారం అభ్యర్థులు మరియు వారి మద్దతుదారులను నిర్ణీత సంఖ్యలోనే కార్యాలయం లోపలికి అనుమతిస్తున్నామని, ఆవరణలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సూరెడ్డి రాజేష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సుఫీణంగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, మరియు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ భద్రత కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎంపీటీసీ నామినేషన్ల అడ్డంకులకు చెక్

### - కలెక్టర్ విజయ సునీత చొరవతో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ ప్రక్రియ

### - గత రెండు రోజులుగా వైసీపీ నేతలను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్న ప్రత్యర్థులు

### - రంగంలోకి దిగి నామినేషన్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు

### - గంటకు పైగా కేంద్రం వద్దే ఉండి ప్రక్రియను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు

### - వైఎస్సార్‌సీపీ శ్రేణుల హర్షం

**పొదిలి, అక్టోబర్23, ప్రభాతవార్త**

గత రెండు రోజులుగా మండల పరిషత్ కార్యాలయం వద్ద నెలకొన్న ఉద్రిక్తతలకు జిల్లా యంత్రాంగం తెరదించింది. వైఎస్సార్‌సీపీ నాయకులు నామినేషన్లు వేయకుండా కొందరు అడ్డంకులు సృష్టించడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, జిల్లా కలెక్టర్ విజయ సునీత సమయానుకూల నిర్ణయంతో ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం అత్యంత ప్రశాంత వాతావరణంలో పూర్తయింది.మైదానంలోకి దిగిన ఉన్నతాధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసేలా కలెక్టర్ పటిష్ట చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రం వద్దకు జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు స్వయంగా విచ్చేశారు. దాదాపు గంటకు పైగా అక్కడే ఉండి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన డీఎస్పీ మద్ది శ్రీనివాసులు బందోబస్తును పర్యవేక్షించారు. ఎలాంటి గందరగోళం లేకుండా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు దగ్గరుండి నామినేషన్లు వేయించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ప్రక్రియ పూర్తయ్యేలా చూశారు.గత రెండు రోజులుగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి ధైర్యంగా నామినేషన్లు వేసేలా సహకరించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ ఫుల్ శ్రీనివాసులు, డిఎస్పి మద్ది శ్రీనివాసులకు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ఘట్టం

### - కలెక్టర్, ఓఎస్‌డి చొరవతో తగ్గిన ఉద్రిక్తత

### - సజావుగా సాగిన నామినేషన్లు



**కొనకనమిట్ల, అక్టోబర్23, ప్రభాతవార్త**

మండలంలో ప్రాదేశిక నియోజకవర్గాల నామినేషన్ల పర్వం శుక్రవారం కొంత ఉద్రిక్త పరిస్థితుల నడుమ ప్రశాంతంగా ముగిసింది. గురువారం వైకాపా అభ్యర్థుల నామినేషన్ అడ్డగించటంపై నామినేషన్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులుచోటు చేసుకోన్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ విజయ సునీత,ఓ ఎస్ డి నవజ్యోతి మిశ్రాలు శుక్రవారం ఉదయం 11:30కు నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని గంటసేపు వేచి ఉండి నామినేషన్లు వేసే కార్యక్రమం సజావుగా జరిపించారు. మా నామినేషన్లు వేయించేలా చర్యలు తీసుకోవాలని వైకాపా మహిళా అభ్యర్థులు ఓ ఎస్ డి నవజ్యోతి మిశ్రా కాళ్లు పట్టుకొని మొక్కారు. నామినేషన్లు సజావుగా వేసెల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి కలెక్టర్ తో కలిసి అక్కడే వేసి ఉన్నారు. దీంతో ఎటువంటి అల్లర్లు లేకుండాటిడిపి, వైకాపా అభ్యర్థులనామినేషన్లలు వేయించారు. మధ్యాహ్నం మూడు గంటలకు నామినేషన్ వేసే ప్రక్రియ పూర్తయింది. పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. కలెక్టర్ రాక ముందు వాగు మడుగు వైకాపా అభ్యర్థి నామినేషన్ పత్రాలను టిడిపి వర్గీయులు చించి వేశారని గొడవ దిగారు. దీంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఓ ఎస్ డి నామినేషన్ కేంద్రం ప్రాంగణంలో ఎవరిని ఉంచకుండా పంపించి వేశారు.

**59 నామినేషన్లు దాఖలుః**

ఎంపీటీసీ నామినేషన్ల చివర రోజైనా శుక్రవారం టిడిపి19, వైకాపా 39, బిజెపి 1 చొప్పున అభ్యర్థులు నామినేషన్లు వేశారని మండల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి ఈశ్వరమ్మ తెలిపారు. పొదిలి సీఐ రాజేష్ కుమార్, ఎస్సై శ్రీకాంత్, పలువురు ప్రత్యేక పోలీసులు, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**సింగరాయకొండ,అక్టోబర్ 23, ప్రభాతవార్త**

సింగరాయకొండ-ఉలవపాడు రైల్వే స్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం. సింగరాయకొండ నుండి ఉలవపాడు రైల్వే స్టేషన్లోకు వేళ్ళు ఎగువ రైల్వే లైనులో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని, వయసు 40 నుండి 45 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిపారు. నలుపు రంగు డిజైన్ చొక్కా, నీలం జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. కుడివైపు ఛాతీపై, డొక్కపై పుట్టుమచ్చలు ఉన్నాయి. ఒంగోలు రైల్వే పోలీస్ స్టేషన్ ఆర్‌పీఎస్ఐ టి. శ్రీరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు 9247575632 నంబరులో సంప్రదించాలని పోలీసులు కోరారు.

## ప్రజాస్వామ్యంలో వ్యవస్థలు అట్టర్ ఫ్లాప్

### - పోలీసులే నేరస్తులుగా మారిన వైనం విచిత్రం

### - పోలీసులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి జరుగుతున్న ఎన్నికలు

### - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

### - యర్రగొండపాలెం సిఐ.అజయ్ కుమార్ కమల్‌హాసన్



**యర్రగొండపాలెం, అక్టోబర్23,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీలో ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబునాయుడు చిట్ట చివరి ముఖ్యమంత్రి అని ఇక ఆయనకు ముఖ్యమంత్రి అవకాశమే లేదని పైగ ఆయనే ఇటివల పదే పదే చెబుతుండటం వింటున్నమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. మార్కాపురం జిల్లా,యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యర్రగొండపాలెం నియోజక వర్గంలో స్థానిక సంస్థలైన ఎంపిటిసీ ఎన్నికల నామినేషన్లకు ఇక్కడి టీడిపి నాయకులు పోలీసుల అండతో బరితెగించి జరుపుతున్న దాడులు అమానుషమని ఆరోపించారు, ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలను చూస్తుంటే చంద్రబాబు నాయుడు భీహార్ తరహా ఎన్నికలను ఆయన పాలనలో నెలకొందన్నారు. ఎన్నికల నిబంధనలను కాలరాస్తూ, తెలుగుదేశం పార్టీతో కలిసి పోలీసులు ఆడిన డ్రామా రక్తికట్టేవిధంగా సాగిందని పోలీసులు నటన అమోఘంగా పండిదని ఎద్దేవ చేసారు. చివరి రోజు నామినేషన్లకు ఎస్పీ . కలెక్టరు . డియస్పీ . ఎన్నికల అధికారులకు వేడుకుంటే నామినేషన్లు వేయిస్తామని పిలిచి క్యూలో నిలబెట్టి తమాశా డ్రామా నడిపారని పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షానికి చెందిన అభ్యర్థుల నామినేషన్లను వివిధ రకాలుగా అడ్డుకోవడం. హేయమని విమర్శించారు. నియోజక వర్గం ఎన్నికల నామినేషన్లలను పరిశీలిస్తే, ఈ ఎన్నికలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి పోలీసులకు పోటీ జరిగిందే తప్ప తెలుగుదేశం పార్టీతో కాదని విమర్శించారు . నియోజక వర్గంలోని కొన్ని మండలాలలో పరిస్థితి గమనిస్తే పోలీసులే దగ్గరుండి ఎన్నికలలో నామి నేషన్లు వేయవద్దంటు మాపార్టీ నాయకులను భయభ్రంతులకు గురిచేయడం తెలుస్తుదని అన్నారు. ఇక్కడి సిఐ నటనలో కమల్ హాసన్ కు తీసిపోరని. ఆయన నటించిన తీరుకు ఏ అవార్డులు సరితుగవని తెలిపారు. నామినేషన్ మొదలైన దగ్గర నుంచి టీడీపీ వారు గెలవలేక దాడులు దౌర్జన్యాలు, బెదిరింపులు, ప్రలోభాలు వంటి అనేక రకాల భయభ్రాంతులకు గురి చేస్తుంటే పోలీసులు దగ్గరుండి ఉసిగొలిపే పరిస్థితులు తలెత్తడం ఘోరమన్నారు. పోలీసుల సమక్షంలోనే మా పార్టీ శ్రేణులను తరిమి తరిమి కొడుతుంటే పోలీసులు తమాశా చూస్తుండటం బాధాకరమన్నారు. నామినేషన్ లకు మూడవరోజు చివరిరోజు వింత నాటకానికి తెరలేపారని దాడులు దొమ్మిలు వదిలేసి శాంతి కాముకులుగా మారి రిలీజు సినిమా ఫక్కిలో క్యూ లైన్ డ్రామాకు తెరలేపారని మా అభ్యర్ధులను క్యూలో నిలబెట్టి వందల మంది టీడిపి వారిని పచ్చకండువాలేసి క్యూలైన్లో నిలబెట్టి సాయంత్రం 5 గంటలు సమయం అయిపోయే వరకు క్యూలైను కదలకుండగా వైసీపీ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కలెక్టరు తప్ప యస్పీ ,డియస్పీ . అర్డీవో అందరు పర్యటించి వెల్లిన ఇక్కడి టీడీపీ వారి దారుణ హేయ పరిస్దితులను అవగతం చేసుకుని న్యాయం చేయలేక పోవాడం దారుణమన్నారు. నామినేషన్లు జరగని తీరుపై హైకోర్టులో పిల్ వేసినట్లు తెలిపారు ..న్యాయస్దానలా తలుపులు తెరుచుకుంటే ఏకగ్రీవాలకు తావు అనే ప్రశ్న నా నియోజక వర్గంలో ఉత్పన్నం కాదన్నారు . ఆయనతో పాటు మండలపార్టీ అధ్యక్షులు ఏకులా ముసలారెడ్డి పట్టణ అద్యక్షులు కాశీవిశ్వనాద్ తదితరులు ఉన్నారు.

## ఎంపీపీ అభ్యర్థి ఎంపికలో టీడీపీ ముందడుగు..!

### - భూమిని నాగమ్మ పేరును ఖరారు చేసిన టీడీపీ..

### వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్న ఉత్కంఠ

### - ఉపసంహరణలతోనే రాజకీయ అయోమయానికి తెర?



**పెద్ద దోర్నాల అక్టోబర్23, ప్రభాతవార్త**

పెద్ద దోర్నాలమండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) అభ్యర్థుల ఎంపిక వ్యవహారం పెద్ద దోర్నాల మండలంలో రాజకీయ ఆసక్తిని రేకెత్తిస్తోంది. తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీపీ అభ్యర్థిగా భూమిని నాగమ్మ నామినేషన్ దాఖలు చేయడంతో ఆ పార్టీ అభ్యర్థి ఎంపిక ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చినట్లయింది. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీపీ అభ్యర్థి ఎవరనే అంశంపై స్పష్టత కోసం రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

**టీడీపీలో అభ్యర్థి ఖరారు :**

పెద్దదోర్నాల మండల ఎంపీపీ పదవికి చెంచు గిరిజన మహిళ భూమిని నాగమ్మ నామినేషన్ దాఖలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆమె రిటైర్డ్ ఉపాధ్యాయుడు భూమిని మంతన్న సతీమణి. గిరిజన మహిళకు ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో స్థానికంగా ఈ అంశంపై చర్చ జరుగుతోంది. టీడీపీ అభ్యర్థి ఎంపిక స్పష్టతకు రావడంతో పార్టీ శ్రేణులు తదుపరి రాజకీయ పరిణామాలపై దృష్టి సారించాయి. ఈమె నల్లగుంట్ల ప్రాదేశము నుంచి బరిలోకి దిగుతుంది.

**వైఎస్సార్‌సీపీలో ఉత్కంఠ :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ అభ్యర్థి ఎంపికపై ఇంకా స్పష్టత రావాల్సి ఉండటంతో ఆ పార్టీ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థి ఎంపిక, నామినేషన్ల పరిస్థితి, పార్టీ నాయకుల నిర్ణయాలు తదుపరి పరిణామాలను ప్రభావితం చేయనున్నాయి.

**ఉపసంహరణలే కీలకం! :**

నామినేషన్ల దాఖలుతో మొదలైన రాజకీయ సమీకరణాలు ఉపసంహరణల గడువు తో ముగుస్తాయి. బరిలో ఎంతమంది అభ్యర్థులు మిగులుతారు? ఏ పార్టీ నుంచి ఎవరు పోటీలో కొనసాగుతారు? అనే ప్రశ్నలకు ఉపసంహరణల అనంతరమే స్పష్టత రానుంది. అప్పటివరకు ఎంపీపీ పదవికి సంబంధించిన రాజకీయ అయోమయం కొనసాగనుంది.మొత్తంగా పెద్ద దోర్నాల మండలంలో ఎంపీపీ అభ్యర్థుల ఎంపిక నామినేషన్లు, ఉపసంహరణల పరిణామాలు స్థానిక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. అధికారికంగా తుది పోటీదారుల జాబితా వెలువడిన తర్వాతే ఎన్నికల బరిలో ఉన్న వాస్తవ పరిస్థితి స్పష్టమవుతుంది. అప్పటివరకు టెన్షన్ టెన్షన్ ఉత్కంఠతే మరి.

## దోర్నాల జడ్పీటీసీ అభ్యర్థిగా కందుల పద్మప్రియ నామినేషన్



**పెద్దదోర్నాల, అక్టోబర్22, ప్రభాతవార్త**

పెద్ద దోర్నాల మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కందుల పద్మప్రియ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆమె నామినేషన్ సమర్పించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. టీడీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన కందుల పద్మప్రియ నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. వార్త కందుల రామిరెడ్డి పెద్ద దోర్నాల మండలం నుండి జెడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ చేశారు. మండలంలో వీరిద్దరి నామినేషన్తో దోర్నాల రాజకీయం రసవత్తరముగా మారింది. కందుల రామిరెడ్డికి దోర్నాల మండలంలో మంచి పట్టు ఉంది. దీంతో దోర్నాల నుండి బరిలోకి దిగ్నేదుకు ముందుకు సాగుతున్నారు.

## నామినేషన్ వేసిన ఝాన్సీరాణి



**నాగులుప్పలపాడు, అక్టోబర్23, ప్రభాతవార్త**

నాగులప్పలపాడు ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన తెలుగు మహిళా అధ్యక్షురాలు గూడూర్ ఝాన్సీ రాణి నామినేషన్ పత్రాన్ని ఎన్నికలు రిటర్నింగ్ అధికారి సిహెచ్ శ్రీనివాసరావుకు శుక్రవారం అందించారు.

ong-9_ong-9.qxd 10/23/2026 11:51 PM Page 1



## ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: డి.ఎస్.పి

**వలేటివారిపాలెం, అక్టోబరు 23, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పి, ఆధ్వర్యంలో ఎంపీటీసీ, ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వలేటివారిపాలెంలో శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులు మండ్నల ల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులు, వారి ప్రతినిధుల వాహనాలు రాకపోకలను సమీక్షించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో నిబంధనల ప్రకారం భద్రత అమలు చేయాలని, అనుమతి లేని వాహనాల రాకపోకలు, పార్కింగ్‌ను నియంత్రించాలని స్పష్టం చేశారు. ప్రజలు గుంపులుగా చేరకుండా, అనుమతి లేని ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని. అమల్లో ఉన్న పోలీసు 30 యాక్ట్,167 బి ఎన్ ఎస్ ఎస్ (144 సిఆర్.పి.సి) నిషేధాజ్ఞలు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాల వద్ద డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, పోలీసు అధికారులు వైర్‌లెస్ ద్వారా సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ఇతర విభాగాల సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో బెల్ హెల్లర్లు, పీఏ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని,. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో అనవసర గుంపులు గుమిగూడకుండా నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ, నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని తెలియజేశారు.

## నేషనల్ ఆటోమేటివ్ ఒలంపియాడ్ ఫైనల్‌లో పాల్గొంటున్న గుట్టిపాటి ఆకాష్

**జె. పంగులూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే తపనతో వారిలోని ప్రతిభ గుర్తించి వెలికి తీసి శిక్షణ అందించేది ఉపాధ్యాయులే నని ఎంఈఓ లు ఎస్.కె.కాలేషావలి, జి. వీరాంజనేయులు సంయుక్తంగా అన్నారు. నేషనల్ ఆటోమోటివ్ ఒలంపియాడ్‌లో ఫైనల్ రౌండ్‌కు సెలెక్ట్ అయి డిసెంబర్లో ఢిల్లీలో జరుగు ఫైనల్ రౌండ్‌లో పాల్గొంటున్న శ్రీరావుల జానకిరామయ్య చౌదరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కొండమంజులూరు విద్యార్థి జి. ఆకాష్‌ను మండల విద్యాశాఖ అధికారిలు కాలేషావలి, వీరాంజనేయులు అభినందనలు తెలియజేశారు. మండలంలోని కొండమంజులూరు శ్రీ రావుల జానకిరామయ్య చౌదరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలో 9వ తరగతి చదువుతున్న గొట్టిపాటి ఆకాష్ భారతదేశంలోని ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కి ఎంపికైనాడని శుక్రవారం ప్రధానోపాధ్యారాలు ఇమ్మడిశెట్టి అంతా తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల శాఖ నైపుణ్యాభివృద్ధి మరియు పారిశ్రామికవేత్తల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో భారతదేశంలోని ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఏఎస్‌డిసి) వారు ప్రతి సంవత్సరం నిర్వహించే నేషనల్ ఆటోమొబైల్ ఒలంపియాడ్ కు శ్రీ రావుల జానకి రామయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న గొట్టిపాటి ఆకాష్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. గత నెలలో జరిగిన క్వాలిఫైయింగ్ రౌండ్ మరియు రీజనల్ రౌండ్ లో సెలెక్ట్ అయిన గొట్టిపాటి ఆకాష్ కు డిసెంబర్ 9 నుంచి 11 వరకు న్యూఢిల్లీ లో జరుగు ఫైనల్ రౌండ్ లో పాల్గొంటున్నారన్నారు. గొట్టిపాటి ఆకాష్ కుశిక్షణ అందించిన ఒకేషనల్ ట్రైనర్స్ జి. రవీంద్ర, సిహెచ్.గంగాభవాని ప్రసాద్ లను చీరాల ఉప విద్యాశాఖ అధికారి గంగాధర్, జె. పంగులూరు మండల విద్యాశాఖ అధికారులు కాలేషావలి, వీరాంజనేయులు అభినందనలు తెలియజేస్తూ ఈ పోటీలో విజేతై రాష్ట్రానికి, జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు ఇనుమడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు. ఎస్ ఎం సి చైర్మన్ బి.సుకన్య గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఆకాష్ కు అభినందనలు తెలియజేశారు.

## 105 మంది ఎంపీటీసీ సభ్యుల జాబితాను నోటీస్ బోర్డులో ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు

**జె. పంగులూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మండలంలోని ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ పర్వం ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ పత్రాల స్వీకరణ మూడు రోజుల్లో మొత్తం 105 నామినేషన్లు స్వీకరించామని, ఎలాంటి అవరోధాలకు తావు లేకుండా సీఐ మల్లికార్జున్, ఎస్సై. వై. సురేష్, పోలీసుల బృందం సంరక్షణలో పలు పార్టీల అభ్యర్థులు, సపోర్టర్స్ సహకారాలు అందించారని తెలియజేశారు. అనంతరం ఎంపీటీసీల నామినేషన్ల అభ్యర్థుల జాబితాను ఎంపీడీవో కార్యాలయం నోటీసు బోర్డులో పొందుపరిచామని అన్నారు. ఎన్నికల అధికారితో పాటు ఎం సి సి అధికారి తాసిల్దార్ పి సింగారావు ఎంపీడీవో కె స్వరూప రాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ నామినేషన్లు పక్రియ

**- సీఐ.మల్లికార్జున్**

**జె. పంగులూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ పత్రాల ప్రక్రియ శుక్రవారం ముగిసిందని సీఐ మల్లికార్జున్, ఎస్సై వై సురేష్ బాబు అన్నారు. మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ పత్రాలను స్వీకరణ మూడు రోజుల పాటు అన్ని పార్టీల నాయకులు, అభ్యర్థులు, సపోటార్స్ ఎలాంటి అవరోధాలు లేకుండా సహకారం అందించారని కొనియాడారు. అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలు, సంబంధిత పత్రాలను తనిఖీ నిర్వహించి నామినేషన్ వేయుటకు పంపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, కానిస్టేబుల్ సురేంద్ర, మట్టయ్య తదితర పోలీసు బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో..వైఎస్సార్ సీపీ వీడి టీడీపీలో చేరిక

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేట మండలం నేకునాంబాద్ బూత్ కన్వీనర్ యామా క్రిష్ణ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ ఆర్లగడ్డ దానమ్మ, గాలయ్య, వెంకట రమేష్ బాబు, దాసరి గురుస్వామి, దాసరి సతీష్, దాసరి ప్రసాద్, ఆర్లగడ్డ రాంబాబు, బండి గుండయ్య తదితరులకు టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని స్వాగతిస్తూ.. ముత్తుముల నాయకత్వంపై నమ్మకంతో గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిప్పిశెట్టి వెంకట పవన్ కుమార్, యామా దేవి వరప్రసాద్, మండ్ల నాగ శేఖర్, మారబత్తుని వెంకట సుబ్బయ్య, దూదేకుల ఖాసీం వలి, నారాబత్తుని వెంకటేశ్వర్లు, మేకల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని సుంకమ్మవీధిలో చిలక జార్జ్ రాజశేఖర్ (62) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రాజశేఖర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి తన సానుభూతిని వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## రైలు కిందపడి అంగన్‌వాడీ టీచర్ మృతి

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



రైలు దిగుతూ అంగన్‌వాడీ టీచర్ కాలుజారి కిందపడి మృతి చెందిన సంఘటన గిద్దలూరులో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గిద్దలూరులోని నల్లబండ బజార్‌లో నివాసం ఉంటున్న అంగన్‌వాడీ టీచర్ మద్దిరాల విజయ (46) కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్ళారు. హైదరాబాద్ నుండి కాచిగూడ గుంటూరు రైలులో గిద్దలూరుకు చేరుకున్నారు. రైల్వే స్టేషన్‌లో రైలు దిగుతుండగా కాలుజారి రైలు ..ప్లాట్‌ఫాం మధ్య పడిపోవడంతో చోటు చేసుకున్న ప్రమాదంలో ఆమె మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు టీడీపీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిషోర్‌రెడ్డి .. విజయ మృతదేహాన్ని సందర్శించి పూలమాల ఉంచి నివాళులర్పించారు. విజయ భర్త పాండును పరామర్శించారు. ప్రమాదంపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

## సంతనూతలపాడు మండలంలో ఎంపీటీసీల ఎన్నికలకు మూడు రోజులకు 95 నామినేషన్‌లు

**సంతనూతలపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి 95 నామినేషన్లు వివిధ పార్టీల నుండి వచ్చాయి. టిడిపి తరఫున 48 నామినేషన్లు, వైసీపీ తరఫున 34, సిపిఎం. తరఫున 3, ఇండిపెండెంట్ తరుపున 4, బిజెపి తరఫున 2, జనసేన తరపున 3, బీఎస్పీ తరఫున 1. నామినేషన్లు ఆయా అభ్యర్థులు దాఖలు చేశారు. కూటమి పార్టీ తరఫున టిడిపి ,జనసేన, బిజెపి వారు వేరువేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఆర్వో. డాక్టర్ బి రవి ఆధ్వర్యంలో ఏ ఆర్ ఓ లు. ఎంపీడీవో డి .సురేష్ బాబు, తాహ సిల్దార్ ఎన్. మాబు సుభాని, పలు శాఖల అధికారులు, మండల పరిషత్, సచివాలయం సిబ్బంది, మూడు రోజులు పాటు సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నామినేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శేషగిరిరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, పోలీస్ సిబ్బంది శాంతి భద్రతలను పర్యవేక్షించారు. కాగా ఎటువంటి గొడవలకు తావు లేకుండా సంత నూతలపాడు మండలంలో ప్రశాంతంగా నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## టాస్క్ ఫోర్స్, సిసిఎస్. ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా ముమ్మర దాడులు

**మద్దిపాడు(సంతనూతలపాడు), అక్టోబర్ 23, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మద్దిపాడు మండలంలో శుక్రవారం నాడు టాస్క్ ఫోర్స్, సీసీఎస్. బృందం ఆధ్వర్యంలో ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ముమ్మర దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాడు మండలంలోని దొడ్డవరం, గడియపూడి గ్రామాల్లో- 2 బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.. వీరి వద్ద నుండి 28 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం బాటిల్స్, స్వాధీనం చేసుకొని సదరు విక్రయిదారులను అదుపులోకి తీసుకొని మద్దిపాడు పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఒంగోలు టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జ్ సి.ఐ.కమలాకర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ చెంచయ్య సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు.

## ఎంపీటీసీ ఎన్నికలకు మద్దిపాడు మండలంలో మూడు రోజులకు 104 నామినేషన్లు

**మద్దిపాడు(సంతనూతలపాడు), అక్టోబర్23, ప్రభాతవార్త**

మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21,,22,23 తేదీల్లో జరిగిన ఎంపీటీసీల ఎన్నికల కార్యక్రమానికి మద్దిపాడు మండలంలో 104 నామినేషన్లు దాఖలు అయినవి. కాగా నామినేషన్లు చివరి రోజున శుక్రవారం మొత్తం 42 దాఖలు అయినవి. మూడు రోజులు పాటు జరిగిన నామినేషన్ కార్యక్రమానికి టిడిపి తరఫున 42, వైసీపీ తరఫున 43, బీఎస్పీ తరఫున 1, జనసేన 4, సిపిఐ.3, ఇండిపెండెంట్ 11 వంతున నామినేషన్లు వచ్చినవి. రిటర్నింగ్ ఆఫీసర్ కె.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఏ ఆర్ ఓ లు. ఎంపీడీవో. డీఎస్పీ ప్రసాద్, తాహ సిల్దార్ అజయ్ కుమార్ రెడ్డి, పలు శాఖల అధికారులు, మండల పరిషత్, సచివాలయం సిబ్బంది ఈ నామినేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## చిలకపాడు ఎంపీటీసీ వైసిపి అభ్యర్తిగా అనురాధ నామినేషన్

**సంతనూతలపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో చిలకపాడు ఎంపీటీసీ. అభ్యర్థులుగా వైసీపీ తరఫున నామినేషన్ వేసిన వడ్డెలా కొండయ్య, అనురాధ, కె.వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్నలను శుక్రవారం నాడు సంతనూతలపాడులో మాజీ ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి దుంపా రమణమ్మ, చెంచిరెడ్డి దంపతులు ప్రత్యేకంగా అభినందించారు. అంతకుమునుపు సంతనూతలపాడు ఒకటవ సెగ్మెంట్‌కు వైసీపీ తరఫున నామినేషన్ వేసిన జి.వెంకటలక్ష్మి, ఎస్.లక్ష్మి శ్రీవల్లి లను వారు మొదట అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుంచాల రమణ, బొలినేని శీను, కుంచాల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## దొనకొండ జడ్పీటీసీ అభ్యర్థిగా మోడీ ఈశ్వరమ్మ నామినేషన్ దాఖలు

**- గొట్టిపాటి లక్ష్మీ లలితసాగర్ ఆశీస్సులతో ఒంగోలులో నామినేషన్ కార్యక్రమం**

**దొనకొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



దొనకొండ మండల జడ్పీటీసీ అభ్యర్థిగా మోడీ ఈశ్వరమ్మ వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు చేశారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ లలిత సాగర్ ఆశీస్సులతో ఆమె ఒంగోలుకు వెళ్లి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో రాజకీయంగా ముందడుగు వేస్తున్న మోడీ ఈశ్వరమ్మ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పసుపు కండువాలు ధరించి నాయకులు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ నాయకత్వం మార్గదర్శకత్వంలో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. గొట్టిపాటి లక్ష్మీ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేసిన మోడీ ఈశ్వరమ్మకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## దొనకొండ మండలంలో 36నామినేషన్లు దాఖలు

**దొనకొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 21,22,23 తేదీలలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగిందని రిటర్నింగ్ అధికారి పి.మదన్‌మోహన్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ ఎల్.రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారని, ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సహకరించిందని తెలిపారు. సహకరించిన అధికారులను సిబ్బందినీ అభినందించారు. పార్టీల వారీగా చూస్తే ఎంపీటీసీ ఎన్నికలు నామినేషన్లు: 21వ తేదీన నామినేషన్ దాఖలు చేసినవి టిడిపి 1, 22వ తేదీ టిడిపి 9, జనసేన 1, ఇండిపెండెంట్ 1, 23వ తేదీన టిడిపి 16, ఇండిపెండెంట్ 1, వైయస్సార్ 6, జనసేన1 మొత్తం 36నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## చెప్పాము చేస్తున్నాం పోస్టర్ ఆవిష్కరించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, అక్టోబర్23, ప్రభాతవార్త**




దర్శిలోని టీడీపీ కార్యాలయం నందు చెప్పాం.. చేస్తున్నాం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెబుతూ, అభివృద్ధి-సంక్షేమం కొనసాగేందుకు స్థానిక ఎన్నికల్లో కూటమికి మద్దతు కోరుతున్నం అని తెలియజేసి పోస్టర్ ఆవిష్కరించిన దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ మెగా డీఎస్సీ తో యువతకు టీచర్ పోస్టులు ఇస్తామని 'చెప్పాం' మెగా డీఎస్సీ 2025తో 16,000 టీచర్ పోస్టులు ఇచ్చాం ఈ ఏడాది మరో డిఎస్సీ తో మరిన్ని పోస్టుల భర్తీ 'చేస్తున్నాం' అన్నారు. ల్యాండ్ టైట్ లింగ్ యాక్ట్ రద్దు చేశామని. అదేవిధంగా ప్రతి ఒక్కరికి సొంతిల్లు అనేది ఏర్పాటు చేశామని. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని. అన్నదాత సుఖీభవ నగదు రైతులకి ఇచ్చామని. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చాం. తల్లికి వందనం హామీ ఇచ్చాం అమలు చేసాము అని. పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాల కోసం రూ.47,973 కోట్లతో పనులు చేపట్టింది కూటమి ప్రభుత్వం. ఈ కార్యక్రమం లో దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు ఉన్నారు.

## వైసిపి జెడ్పిటిసి అభ్యర్థిగా చింత వెంకట శేషాలక్ష్మీ నామినేషన్ దాఖలు

**ముండ్లమూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముండ్లమూరు మండలం జడ్పిటిసి అభ్యర్థిగా పసుపుగల్లు గ్రామానికి చెందిన చింత వెంకట శేషాలక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. పసుపుగల్లు గ్రామం మాజీ సర్పంచ్ మరియు వైసీపీ మండల అధ్యక్షులు చింత శ్రీనివాసులరెడ్డి సతీమణి చింత వెంకట శేషాలక్ష్మీ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. గతంలో సర్పంచిగా పసుపుగల్లు గ్రామ ప్రజలకు సేవలు అందించి వైసిపి మండల అధ్యక్షులుగా పనిచేస్తూ మరోసారి మరోసారి మండల ప్రజలకు సేవ చేయడానికి జెడ్పిటిసి అభ్యర్థిగా చింత శ్రీనివాసరెడ్డి సతీమణి చింత వెంకట శేషాలక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకట శేషాలక్ష్మీకి వైసిపి నాయకులు కార్యకర్తలు పసుపుగల్లు గ్రామ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎంపీటీసీ సభ్యులు ఎన్నికల నామినేషన్ 81 పత్రాలు స్వీకరణ

**- ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు**

**జె. పంగులూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ మూడవరోజు ప్రక్రియ ఎంపీడీవో కె. స్వరూప రాణి ఎం.సి.సి అధికారి తాసిల్దార్ పి. సింగారావు సమక్షంలో ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల నామినేషన్ లు 81 కాగా, అభ్యర్థులు 73 మంది నామినేషన్ చేయగా టిడిపికి 37, వైసీపీకి 36, ఇండిపెండెన్స్ 4, జనసేన మూడు, బిజెపి ఒకటి పత్రాలను స్వీకరించినట్టుగా ఎన్నికల నిర్వహణ అధికారి డి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రామకూరు ఐదు నామినేషన్లకు టీడీపీ రెండు, వైసీపీ ఒకటి, ఇండిపెంటర్లు రెండు, బూధవాడ ఆరు నామినేషన్లకు టిడిపి మూడు, వైసీపీ మూడు, పంగులూరు నాలుగు నామినేషన్లకు టిడిపి రెండు వైసీపీ రెండు, కొంద మంజులూరు ఏడు నామినేషన్లకు టిడిపి నాలుగు వైసీపీ మూడు, టి. కొప్పెరపాడు పదునాలుగు నామినేషన్ లకు టిడిపి ఎనిమిది, వైసీపీ నాలుగు, బీజేపీ ఒకటి, ఇండిపెండెంట్ ఒకటి, అలవలపాడు ఐదు నామినేషన్లకు టిడిపి రెండు, వైసీపీ మూడు, కొండమూరు ఐదు నామినేషన్లకు టిడిపి రెండు, వైసీపీ మూడు, చందలూరు ఐదు నామినేషన్లకు టిడిపి రెండు, వైసీపీ మూడు, కోటపాడు ఏడు నామినేషన్లకు టిడిపి మూడు, వైసీపీ నాలుగు, ముప్పవరం ఐదు నామినేషన్లకు టిడిపి జీరో, వైసీపీ రెండు, జనసేన మూడు, రేణింగవరం నాలుగు నామినేషన్లకు టిడిపి ఒకటి, వైసీపీ రెండు, ఇండిపెండెన్స్ ఒకటి, బైట మంజులూరు ఏడు నామినేషన్లకు టిడిపి నాలుగు, వైసీపీ మూడు, కళ్ళం వారి పాలెం ఏడు నామినేషన్ రాగా టిడిపి నాలుగు, వైసీపీ మూడు ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ పత్రాలను స్వీకరించామన్నారు. పార్టీ సభ్యులతో పాటు సపోర్టర్స్ కూడా పాల్గొన్నారు. సీఐ మల్లికార్జున్, ఎస్ ఐ వై సురేష్, పోలీస్ శాఖ సిబ్బంది పరిరక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలతో ప్రశాంతంగా నిర్వహించామన్నారు.